అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 13 జులై 2023



కష్టం రైస్ మిల్లింగ్‌ను వేగవంతం చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - భువనగిరిరూరల్

ఖరీఫ్, రబీకి సంబంధించిన కస్టమ్ రైస్ మిల్లింగ్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆలేరులోని మల్లిఖార్జున పారాబాయిల్డ్ రైస్‌మిల్లు, రాయగిరిలోని శివా పారాబాయిల్డ్ రైస్ మిల్లుల్లో సీఎంఆర్ రైస్‌ను పరిశీలించారు. ఆమె వెంట సివిల్ సప్లరు జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస రెడ్డి, మిల్లర్లు ఉన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన 2017 నుంచి 2021 వేతన ఒప్పందాలను వెంటనే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, ఈయూ రాష్ట్ర కార్యదర్శి మంగ, జెఏసీ నాయకులు నల్లమాస జగదీష్ గౌడ్, మార్తా కృష్ణ, రంగా శ్రీనివాస్ గౌడ్, ఎం.యాదప్ప, రమేష్, శోభన్ బాబు పాల్గొన్నారు.

సమ్మెలో కార్మికులు...

కంపు కొడుతున్న గ్రామాలు



- చెత్తను తొలగించకపోవడంతో దుర్గంధం
- ఇండ్లల్లో నిండిపోయిన చెత్త డబ్బాలు
- అంటురోగాలు వస్తాయని ప్రజల ఆందోళన

పల్లెల పరిశుభ్రతకు పాటుపడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారై..గ్రామాలు కంపుకొడుతున్నాయి. గతవారం రోజులుగా ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండిపోయింది. అసలే వర్షాకాలం కావడంతో చెత్త తడిసి దుర్గంధం వెదజల్లుతోంది. పారిశుధ్యం లోపించి దోమలు, ఈగల బెడద ఎక్కువైంది. అంటు రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక ఇంటిలో చెత్త బయటకి పోక గృహిణీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ సిబ్బంది తమను పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మె నల్లగొండ జిల్లా పై తీవ్ర ప్రభావం చూపుతుంది. జిల్లాలో ఉన్న 844 గ్రామ పంచాయతీలలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే దర్శనమిస్తుంది. గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన చెత్తతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలను ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుతున్న తరుణంలో ఇంట్లో పేరుకుపోయిన చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కాక ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీ సిబ్బంది నేరుగా ఇంటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నారు. కార్మికులు సమ్మెలో ఉండడంతో చెత్తను సేకరించే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఇండ్లలోని చెత్త డబ్బాలు నిండిపోయి దర్శనమిస్తున్నాయి. చేసేదేమీ లేక ఇంట్లో చెత్తను ప్రజలు వీధుల్లో పారబోస్తున్నారు. అలాగే పాడైపోయిన కూరగాయలు, వ్యర్థాలను కూడా తరలించకపోవడంతో కుళ్లిపోయి దుర్గంధం వస్తోంది. ఫలితంగా గ్రామాల్లోని వీధులు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. కార్మికుల సమస్యలను పరిష్కరించి వెంటనే విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే చెత్త సమస్యతో రోగాలు ప్రభలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అన్ని నిలిచిపోయాయి...

రాష్ట్ర ప్రభుత్వం 2020లో గ్రామాలలో మల్టీపర్పస్ వర్కర్లను నియమించింది. ఒక గ్రామానికి ఇద్దరు నుండి నలుగురు వరకు నియమకం చేసింది. వీరు నిత్యం తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు చెత్త సేకరణతో పాటు వివిధ పనులు చేస్తూ ఉంటారు. అయితే ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా ఆయా



మండలాలలో గతవారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో రోజువారి చేయాల్సిన పనులన్నింటికీ ఆటంకం ఏర్పడుతుంది. మురుగు కాలువలు శుభ్రం చేయడం, ఇంటింటి చెత్త సేకరణ, తరలించడం, డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ, హరితహారం మొక్కలకు నీళ్లు పట్టడం తదితర పనులన్నీ నిలిచిపోయాయి.

అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం...

జిల్లాలోని 844 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 3,060 మంది గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెతో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. గ్రామాలలోని ప్రధాన వీధులన్ని చెత్తతో నిండిపోయాయి. వర్షానికి తడిసిన చెత్త దుర్గంధాని వెదజల్లుతోంది. చెత్త సేకరణ లేకపోవడంతో ఇండ్లలోని చెత్త డబ్బాలు నిండిపోయాని మహిళలు వాపోతున్నారు. దోమలు పెరిగిపోయి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించి వెంటనే విధుల్లోకి వచ్చేలా చూడకుంటే వీధులు డంపింగ్ యార్డులుగా మారటం ఖాయమనే ఆందోళన వ్యక్తం అవుతుంది.

ప్రధాన డిమాండ్లు...

గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలి. ప్రమాదకర మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలి.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం..


విష్ణువర్ధన్‌రెడ్డి (జిల్లా పంచాయతీ అధికారి)



పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించాం. పారిశుద్ధ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రత్యామ్నాయంగా ఇతరులతో పనులు చేయించాలని ఆదేశాలు జారీ చేశాం.

ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం మరింత ఉధృతం...

చిన్నపాక లక్ష్మీనారాయణ (జేఏసీ చైర్మెన్)



పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా, మొండిగా వ్యవహరిస్తోంది. ఇప్పటికైనా స్పందించి జేఏసీతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవి. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం మరింత ఉధృతం చేస్తాం.



పునరావాస చర్యలు వేగవంతం చేయాలి

కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు సంబంధించి భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపు, అర్ అండ్ అర్ కింద పునరావాస చర్యలు వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిండి ఎత్తి పోతల పథకం కింద చేపట్టిన రిజర్వాయర్‌ల నిర్మాణ భూ నిర్వాసితులు, ఏఎంఆర్పీ ప్రాజెక్టల సంబందించి భూసేకరణ, నిర్వాసితులకు చెల్లింపు, పునరావాస చర్యలు ప్రగతిపై అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు, ఇరి గేషన్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రాజెక్టల వారీగా సమీక్షించారు. డిండి ఎత్తి పోతల పథకం కింద నిర్మాణం చేస్తున్న సింగ రాజుపల్లి, గొట్టి ముక్కల, డిండి మెయిన్ కెనాల్, ఏఎంఆర్పీ కింద డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లి పాకల రిజర్వాయర్ నిర్వాసితులకు భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపు, పెద్దగట్టు, కంభాలపల్లి, పోగిళ్ల, అంబా భవాని, అక్కంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల భూ సేకరణపై సమీక్షించారు. పెండ్లి పాకల రిజర్వాయర్ కింద ముంపుకు గురయ్యే గుడి తండా, హర్యా తండా, కారోబార్ తండా, పత్యాతండా, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపుకు గురయ్యే నక్కల గండి తండా నిర్వాసిత గ్రామాలకు సంబందించి పునరావాస ప్రక్రియపై కూడా కలెక్టర్ సమీక్షించారు. పునరావాస కాలనీలలో లే అవుట్ పూర్తి చేసి మౌలిక వసతులు పునరావాస కాలనీలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రామిరెడ్డి ఆశయాలను సాధిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ -వలిగొండరూరల్

నోముల రాంరెడ్డి ఆశయాలను సాధించినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామి రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోముల రామిరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగిన సీపీఐ(ఎం) నాయకులు కందాల రంగారెడ్డి సారథ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వ బండరాయి, పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని వివిధ కులాల వృత్తిదారులకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారన్నారు. పరిసర గ్రామాలుగా ఉన్న వర్కట్ పల్లి,గోకారం గ్రామాల్లో సీపీఐ(ఎం) ఉద్యమ విస్తరణ కోసం అనేకమంది కార్యకర్తలను తయారు చేశారని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, స్థానిక సర్పంచ్ కీసరి రాంరెడ్డి,మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, మాజీ ఎంపీటీసీ పబ్బతి మల్లేశం, శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, నాయకులు నోముల జంగారెడ్డి,అంగిడి దేవేందర్ రెడ్డి,ఎలకలపల్లి నర్సింహ, ఏనుగు ప్రభాకర్ రెడ్డి,బండి గారి శంకరయ్య,బండి గారి బాలయ్య,హుస్సేన్,రామిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రంగమ్మకు జీవన సాఫల్యం పురస్కారం

- అభినందించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో పోరాటమే జీవితం, జీవితమే పోరాటంగా మలుచుకుని బరిగీసి కొట్లాడిన ఎర్రని మందారం, వాడిపోని వసంతం రంగమ్మకు చింతలపల్లి నిర్మలాదేవి-నారాయణరావు స్మృతి జీవన సాఫల్య పురస్కారం 2023 కార్యక్రమం బుధవారం మండలంలోని ఆలగడపలో మట్టి మనిషి వెనేపల్లి పాండురంగారావు మనిల్లులో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, మట్టి మనిషి పాండురంగారావు, దుశ్చర్ల సత్యనారాయణ, దాసి సుదర్శన్, భాస్కర్‌రావు, నిర్మల నాగర్ కర్నూల్ సాహితీ బృందం, కలిమెల నాగయ్య, నారాయణరెడ్డి, శర్మన్న, మనోజ్, రామయ్య, రమేష్, వనపట్ల సుబ్బయ్య, రమేష్, మద్దిలేటి హరి పాల్గొన్నారు.





ఏఎంఎస్ ప్రొఫండ్ టాక్స్ అసోసియేట్స్ ఆఫీస్‌ను ప్రారంభించడం అభినందనీయం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో ఏఎంఎస్ ప్రొఫండ్ టాక్స్ అసోసియేట్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం అభినందనీయమని, ఈ కార్యాలయం సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు.బుధవారం పట్టణంలోని దేవరకొండరోడ్డులో ఏర్పాటు చేసిన ఏఎంఎస్ ప్రొఫండ్ టాక్స్ అసోసియేట్స్ కార్యాలయాన్ని ఆయన నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అసోసియేట్స్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసిన అసోసియేట్స్ ఫౌండర్ గుణాలపురి మహేశ్‌ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, సీపీఐ(ఎం)నల్లగొండ మండల కార్యదర్శి నలపరాజు సైదులు, కోనమునిరాజు, జి.శంకరయ్య,నలపరాజు ధర్మేంద్ర,ప్రసాద్, మధు,కిరణ్,పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం ఎన్డీఏ బృందం ప్రకృతి విపత్తులపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంపత్‌కుమార్, సర్పంచ్ ఎడ్ల స్వరూపారామచంద్ర రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నాయాదవ్ అన్నారు.బుధవారం టీపీసీస ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సీఎం



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కొనుగోలులో పెద్దఎత్తున అవినీతి జరిగిందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని అధికార బీఆర్ఎస్ వక్రీకరించి తమ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు.తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, నాయకులు కిషన్‌రావు, తుంగతుర్తి మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

- మంత్రులు జగదీశ్‌రెడ్డి ,శ్రీనివాస్ యాదవ్ రాక

నవతెలంగాణ - ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో గురువారం వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్‌పర్సన్‌గా రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మెన్‌గా పోరెడ్డి శ్రీనివాస్, మిల్లర్స్ నుండి, మోటకొండూరు వైఎస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం, ఇమ్మడి రామ్ రెడ్డి, పాశి కంటి శ్రీనివాస్, కుండె సంపత్, పత్తి వెంకటేష్,కోరు కొప్పుల కిష్టయ్య, గుంటి శ్రీశైలం, భూషని వెంకటేష్, మరలా నాగరాజు, గొట్టిపర్తి బాలరాజు ,గగులోతు మూతిరామ్, ఎగిడి.అశోకు, ఉప్పలంచి సత్యనారాయణ గుండ్ల గూడెం, సర్పంచి ఎసి రెడ్డి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి మార్కెట్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు

SUMMON

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA

A.A./C.F.No: 13 OF 2023

BETWEEN:
Shriram Chits India Pvt Ltd, Nalgonda Branch, Rep by its Authorised Signatory N. Rajkumar, ...DISPUTANT

AND

1) Kundarapu swetha w/o. Srinivas Redddy, DOB: 08/12/1985, Occ: House wife, R/o. H.No.6-1-280/1, Andal Street, Near Ramalayam temple,Ramagiri, Nalgonda.
2) Kundarapu Srinivas Reddy S/o. Ram Reddy, DOB: 16.06.1977, Occ: Business, & Chandram 2 Wines, Nalgonda. R/o. H.No.6-1-280/1, Andal Street, Ramagiri, Nalgonda.
3) Apala Sathyanarayana S/o. Lingareddy DOB: 20-06-1969, Occ: Senior Assistant O/o:E/E, RWS & S. Division, Nalgonda town and dist. R/o. H.No.6-3-645/A, Gandhi nagar, Nalgonda town and dist.
4) Mekala vijaya Bhasker S/o.Balaramulu DOB: 01-11-1973, Occ: senior Assistant, EE, RWS & S Division, Nalgonda. R/o. H.No. 6-2-598/1, Srinagar colony, Hyd Road Nalgonda.
5) Koppu Rambabu s/o. sathaiah, DOB: 02-04-1971, Occ: Sr.Assistant, EE, RWS & S.Division, Nalgonda town and dist,. R/o. H.No.6-3-126/13, Savarkar Nagar, Ramagiri, Nalgonda.

....OPPONENTS

Whereas the above named petitioner has made an application for reference of dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act 1982 for the chit Series NMR05/43 which was sanctioned bearing Previous sanction Order No: NG201020P163 and date on 20-10-2020 to be examined under the provisions of section 64 of chit Funds Act 1982. As on the date of filing disputed claim is Rs. 12,08,500-00 you are hereby directed to appear before Deputy Registrar of Chits/Arbitrator, NALGONDA at Municipal complex, Nalgonda in person duly on Date: 24.07.2023 at 11.00 A.M. in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above-mentioned date and time and no counter is filed. The case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NALGONDA

SUMMON

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA

A.A./C.F.No: 14 OF 2023

BETWEEN:
Shriram Chits India Pvt Ltd, Nalgonda Branch, Rep by its Authorised Signatory N. Rajkumar, ...DISPUTANT

AND

1) Jammula Pranitha, W/o. Venkateswara Rao, DOB: 20-05-1988, R/o. Plot No.41, Alakapuri Colony, Nalgonda Town and dist.
2) Annapragada Venkata Laxmi Narasamma W/o. Raghava Raya Sharma, DOB: 08-03-1963, Occ: Asst.Gr-III O/o. District Manager Civil Supplieys Corporation, Nalgonda.R/o. H.No.6-3-44/45, Nagarjuna Colony, Near Saibaba Temple, Nalgonda Town and Dist.
3) Ashala Madhu S/o. Shambhulingam, DOB: 22-07-1979, Occ: Business, O/o. ASN Kirana & General Stores, Nalgonda. R/o. H.No.4-10-159, Plot No.203, Sai Homes, Sri Ram Nagar colony, DVK Road, Nalgonda town and dist.
4) Jammula Venkateswara Rao S/o. Sambaiah, D.O.B: 07-07-1974, Occ: Business, O/o:Sri Laxmi Pranitha Agro Agencies, Mlg Road, Nalgonda. R/o. Plot No. 41, Alakapuri Colony, Mlg Road, Nalgonda town and dist.

....OPPONENTS

Whereas the above named petitioner has made an application for reference of dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act 1982 for the chit Series NLC29/44 which was sanctioned bearing Previous sanction Order No: 269/2018 and date on 19-10-2018 to be examined under the provisions of section 64 of chit Funds Act 1982. As on the date of filing disputed claim is Rs. 2,62,888-00 you are hereby directed to appear before Deputy Registrar of Chits/Arbitrator, NALGONDA at Municipal complex, Nalgonda in person duly on Date: 24.07.2023 at 11.00 A.M. in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above-mentioned date and time and no counter is filed. The case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR,NALGONDA

IN THE COURT OF I ADDITIONAL SENIOR CIVIL JUDGE AND MACT-V AT BALLARI

M.V.C. No.1011 of 2019

Between:
Minor Akshaya ... Petitioner

AND

G.Mahendra @ Mahendar Gudupuri and others ...Respondents

To
Resdondent No.1
Sri.Mahender Mahender Gudupuri
S/o G.Madhusudhan Rao
Aged about 38 years
Driver cum owner of the Renault Fluence Car Bearing No.AP-24/AQ-0099
R/o H.No.1-2-270/63-2
Near New Bus stand
Suryapet, Nalgonda-508213
Telangana District.

NOTICE

As, the above named petitioner has filed the above claim petition against you No.1 and another respondent under section 166 of Motor Vehicle Act for seeking compensation for the sustained grevious nature of fractures and injuries by the petitoner in the motor vehicle accident, which taken place on 29- 07-2017 at about 7-00.p.m. at Vinayaka Nagar, X' road, Amberpet.

You are hereby directed to appear before this Honourable court in person or by a pleader duly instructed on 26/7/23 at about 11 00 a.m., in the fore-noon before this Honourable Court to show cause against you, failing which the petition will be heard and determined as ex-parte.

Given under my hand and seal of the court on this 27th day of June 2023

By Order of the Court,

(K.Kalingaraju)
Advocate for the petitioner

Prl Senior Civil Judge cum at Ballari

IN THE COURT OF I ADDITIONAL SENIOR CIVIL JUDGE AND MACT-V AT BALLARI

M.V.C. No.1010 of 2019

Between: -
Kattimani Subhasini @ Subhasini. ...Petitioner

AND

G.Mahendra @ Mahendar Gudupurl and others ...Respondents

To
Resdondent No.1
Sri.Mahender @ Mahender Gudupuri
S/o G.Madhusudhan Rao
Aged about 38 years
Driver cum owner of the Renault Fluence Car Bearing No.AP-24/AQ-0099
R/o H.No.1-2-270/63-2
Near New Bus stand
Suryapet, Nalgonda-508213
Telangana District.

NOTICE

As, the above named petitioner has filed the above claim petition against you No.1 and another respondent under section 166 of Motor Vehicle Act for seeking compensation for the sustained grevious nature of fractures and injuries by the petitoner in the motor vehicle accident, which taken place on 29- 07-2017 at about 7-00.p.m. at Vinayaka Nagar, X' road, Amberpet.

You are hereby directed to appear before this Honourable court in person or by a pleader duly instructed on 26/7/23 at about 11 00 a.m., in the fore-noon before this Honourable Court to show cause against you, failing which the petition will be heard and determined as ex-parte.

Given under my hand and seal of the court on this day of June 2023

By Order of the Court,

(K.Kalingaraju)
Advocate for the petitioner

Prl Senior Civil Judge cum at Ballari

పరిపాలనా సౌలభ్యం కోసమే సమీకృత జిల్లా కార్యాలయం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



పరిపాలనా సౌలభ్యం కోసమే సమీకృత జిల్లా కార్యాలయ సముదాయాన్ని నిర్మించుకున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత్‌కేశవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్‌రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి మాట్లాడారు.ప్రజల సౌకర్యార్థం అన్ని జిల్లా కార్యాలయాలు ఒక సముదాయంలోకి తీసుకువచ్చామన్నారు.ప్రజలకు పరిపాలనాసౌలభ్యం కొరకు సమీకృత జిల్లా కార్యాలయనిర్మాణం కూడా కూడా ప్రాంతాల్లో నిర్మించామని తెలిపారు.ఈనెల 24న రాష్ట్ర సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకున్న తర్వాత 25వ తేదీ నుండి, 27వ తేదీ వరకు అన్ని కార్యాలయాలు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. వారి వారి అవసరాన్ని బట్టి అన్ని కార్యాలయాలకు గదులు కేటాయించామన్నారు.ప్రతి కార్యాల యానికి కేడర్ స్ట్రెంత్ స్ట్రోరేజీ అన్ని అంశాలు పరిగణలోకి తీసుకొని కార్యాలయాలు ఎలాట్ చేశామని తెలిపారు.ఇంకా ఏమైనా కార్యాలయాలకు స్థలానికి సంబంధించి ఇబ్బందులు వస్తే జిల్లా అదనపు కలెక్టర్లకు తెలపాలని, వారి కార్యాలయ అవసరాన్ని బట్టి స్థలం ఇవ్వడానికి ఆలోచిస్తామన్నారు. కార్యాలయాన్ని షిఫ్ట్ చేసినప్పుడు ఫైల్స్ అన్ని జాగ్రత్తగా బాక్సులలో పెట్టి శుభ్రతతో నూతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి తీసుకువెళ్లాలని తెలిపారు.జిల్లా అధికారులందరూ తమ కార్యాలయాల కరెంటు మీటర్ల కొరకు దరఖాస్తులు చేయాలని సూచించారు. ప్రతి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు కలెక్టర్ ఏవోకు అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి డీఆర్ఓ రాజేంద్రకుమార్, డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, డీఎఫ్ఓ సతీష్‌కుమార్,మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి,డీపీఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, పరిసర పాల జిల్లా మేనేజర్ రామ్‌పతి,డీడబ్ల్యూ జ్యోతిపద్మ, కె.శంకర్, కె.దయానందరాణి, డీఈఓ అశోక్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ జి.తిరుపతయ్య,ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మాధవరెడ్డి,జిల్లా యువజన క్రీడల అధికారి బి.వెంకట్‌రెడ్డి,జిల్లా పశువైద్యాధికారి డి.శ్రీనివాసరావు,జిల్లా ఎక్సైజ్ అధికారి కె.అనిత, సీపీఓ జి.వెంకటేశ్వర్లు,ఉద్యానవన శాఖ అధికారి బి .శ్రీధర్, రోడ్లు భవనాల శాఖ అధికారి యాకోబు, జిల్లా కోశాధికారి ఎస్.రవికుమార్, మెప్మాపీడీ రమేశ్‌కుమార్, మిషన్ భగీరథ అధికారులు పాపారావు, వెంకటేశ్వర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నందు 42 ఏఎన్ఎం పోస్టుల సర్వీస్‌లకు ఇంపానెల్ లిస్టులో ఉండి అర్హత కలిగిన ఏజెన్సీలు ఎంప్లాయిమెంట్ ఆఫీసులో ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎస్. పద్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో మూడు సంవత్సరముల ఎంప్లాయిస్‌ని సప్లై చేసిన అనుభవం కలిగి ఉండాలని, 2021 - 22, 2022 - 23 రెండు సంవత్సరములలో 50 లక్షల వార్షిక టర్నోవర్ కలిగి ఉండాలని, 2022 - 23 ప్రస్తుత సంవత్సరంలో 100 మంది ఎంప్లాయిస్ ఆన్ రోల్ అయి ఉండాలని, ఈఎస్ఐ, ఈపీఎఫ్, సర్వీస్ టాక్స్, ప్రాపర్ పేమెంట్ సర్టిఫికెట్ కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులని తెలిపారు.

లంబాడి విద్యార్థులకు సీట్ల అవకాశం కల్పించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని అవంతిపురంలో గురుకుల ఎస్టీ వెల్ఫేర్ ఆర్‌సీఓ లక్ష్మయ్యకు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధనవత్ సిద్ధు నాయక్ మాట్లాడుతూ లంబాడి పేద కుటుంబాలలో ఉన్న విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆరాట పడుతున్నారు. ప్రవేట్ ఫీజుల తాకిడికి తట్టుకోలేని కుటుంబాలు ఎన్నో వున్నాయని, అలాంటి విద్యార్థులకు సీట్ల అవకాశం కల్పించాలన్నారు. గురుకులాలలో ఫార్వర్డ్ సీట్లను కూడా అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ దనవత్ చందునాయక్, రాము నాయక్, లిట్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మన బడి పథకం కింద మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాకల్ వాడ) నందు 1 కోటి 47 లక్షల రూపాయలతో నిర్మితమవుతున్న పలు నిర్మాణాలను (టాయిలెట్ బ్లాక్స్, డైనింగ్ హాల్, ప్రహరీ గోడ) బుధవారం ఆయన పర్యవేక్షించారు. అనంతరం నిర్మాణాలకు సంబంధించి ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట మండల విద్యాధికారి బాలాజీ నాయక్, పంచాయత్ రాజ్ డీఈ వెంకటేశ్వర్‌రావు, స్థానిక కౌన్సిలర్ తలకోన సుజాత, బీఆర్ఎస్ నాయకులు తలకోన శ్రీధర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

బీమా కార్యకర్తల కుటుంబాలకు భరోసా



- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల ప్రమాదాల బారినపడి మరణించిన కట్టంగూర్ మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సిల్వోజు యాదగిరి కుటుంబానికి రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రమాద భీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో నార్కట్‌పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన ఆర్.సరోజనకి రూ.1 లక్ష రూపాయలు, చిట్యాల మండలం బోయగుబ్బకు చెందిన జీ. కర్ణమ్మకి రూ.1 లక్ష రూపాయలు, తట్టి అన్నారంకి చెందిన బిక్షమమ్మకి రూ.1 లక్ష రూపాయల ఎల్‌ఓసి చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ముదిరాజ్ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నార్కట్‌పల్లిలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం, పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, సైదులు, కృష్ణయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

46 మంది హిజ్రాలు బైండోవర్

- ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు : సీఐ రాఘవేందర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలో మంగళవారం జరిగిన రెండు వర్గాలకు చెందిన హిజ్రాల గొడవ విషయంలో వన్ టౌన్ పోలీసులు చర్యలు చేపట్టారు. నందిని, బాలమ్మ వర్గాలకు చెందిన 46 మంది హిజ్రాలపై సీఆర్పీ 107 క్రింద కేసు నమోదు చేసి బుధవారం తహసీల్దార్ ఎదుట బైండవర్ చేశారు. వారికి సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిజ్రాలు శుభకార్యాలు, నూతన వ్యాపారాల ఓపెనింగ్‌లో, బిక్షాటన పేరుతో డబ్బు వసూలుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోడలపై, ఫంక్షన్ హాల్స్ వద్ద వర్గాల పేర్లు రాసి ఉంచిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోజు బలవంతపు వసూలకు పాల్పడుతునట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అడిగిన వెంటనే డబ్బులు ఇవ్వవద్దని, డబ్బులు ఇచ్చిన శిక్షార్హులు అని చెప్పారు. ఎవరైనా హిజ్రాలు డబ్బుల కోసం బలవంతం చేస్తే 100 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనునాయక్, శివ తేజ్ తదితరులు ఉన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు గత మూడు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నేటికీ చలనం లేదని, దానికి నిరసనగా నేడు చలో హైద్రాబాద్ చేపట్టినట్లు, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులకు కడుపునిండా తిండి పెట్టే పేద బలహీన వర్గాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులకు తొమ్మిది నెలల బకాయిలు పెండింగ్‌లో పెట్టిన కేసీఆర్ మాత్రం ప్రతి నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి జీతాన్ని, ఇతర ఖర్చులను తీసుకుంటాడని, పేదలకు ఒక న్యాయం ముఖ్యమంత్రికి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడులను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని చెప్పే ప్రభుత్వం విద్యార్థులకు పెట్టే భోజనం ఖర్చులు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉన్నదా అని ప్రశ్నించారు. కార్మికుల ఖాతాల్లో తొమ్మిది నెలల పెండింగ్ బకాయి బిల్లులు 18 నెలల పెంచిన బకాయి వేతనాలు చెల్లించనట్లయితే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి ఎండీ.సయీద్, జిల్లా యాదయ్య, డీ.లింగనాయక్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు పరంగి రాము సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి, విజయలక్ష్మి, వలపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చదువుకునేవారికి చేయూతనివ్వడమే లక్ష్యం

- కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ చంద్ర శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నిడమనూరు

చదువుకునేవారికి చేయుతనివడమే కేసీఆర్ ఫౌండేషన్ లక్ష్యమని చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని యార్రబెల్లి జిల్లా పరిషత్ పాటశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కేసీఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో బ్యాగులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు చాల ముఖ్యమని, దేశ ప్రగతిలో సమాన అవకాశాలు అందిపుచ్చుకోవడాకి ఆత్మ విశ్వాసం కూడకట్టుకోవడానికి చదువు ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. జ్ఞానార్జనతోనే పోటీ ప్రపంచంలో గెలవగలమని ప్రధానంగా గ్రామాల్లో ఉన్న బాలికలు చదువును అశ్రద్ధ చేయొద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శంకరయ్య, ఉపాధ్యాయులు ఎం.సత్యనారాయణర వహీద్ ఆలీర, బీ.సురేందర్‌రెడ్డి, సర్పంచ్ అలుగుబెల్లి కోటిరెడ్డి , ఉపసర్పంచ్ వీ.నాగయ్య, పీ.శంకర్, కే.వెంకన్న, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్, అరుణ్, ప్రసాద్, ఫైజాల్ సాయీ తదితులు పాల్గొన్నారు.



రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

జూన్ 18వరకు పాస్ పుస్తకాలు వచ్చి ఉండి ఇప్పటివరకు రైతు బీమా దరఖాస్తు చేసుకోనివారు ఈనెల 18 తేదీవరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సందీప్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా నామినీని మార్చాలనుకున్న వారి క్లస్టర్ ఏఈఓని సంప్రదించాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు-పాస్ బుక్ జిరాక్స్, పట్టాదారి, ఆధార్ జిరాక్స్, నామినీ ఆధార్ జిరాక్స్, రైతు భీమ ఫారం, జత చేసి సంబంధిత ఏఈఓకు ఇవ్వగలరని తెలిపారు.పట్టాదారే స్వయంగా వచ్చి దరఖాస్తు ఇవ్వాలని పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి
- ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మె
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం ఏరియర్స్‌తో సహా పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మూడు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందన్నారు. పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యంగా విద్యను అభ్యసిస్తున్న పిల్లలను భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఆరోపించారు. 2022 మార్చిలో అసెంబ్లీలో 2000 రూపాయల వేతనం పెంచుతూ ప్రకటించిన ముఖ్యమంత్రి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం మధ్యాహ్న భోజన నిర్మాణ నిర్వహణకు బడ్జెట్‌లో నిధులు పెంచకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోతలు విధిస్తున్నాయని ఆరోపించారు. నెలల తరబడి బిల్లులు పెండింగ్ ఉండడంతో కార్మికులు అప్పులు చేసి వంట చేస్తూ అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని చేస్తున్న కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, కాటన్ దుస్తులను యూనిఫామ్‌గా ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్ తదితర సామాజిక భద్రత సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు, సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, చింతపల్లి బయన్న, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, ఆదిమల్ల సుధీర్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని యాదమ్మ నీరుడు రాజ్యలక్ష్మి, మేడి సైదులు, సహాయ కార్యదర్శిలు అల్లి అనురాధ, పానుగంటి లక్ష్మమ్మ, కోశాధికారి కిన్నెర సైదమ్మ, ప్రచార కార్యదర్శి కోలేటి ముత్తమ్మ, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు ఫాతిమా గుగులోతు సేవా నాయక్, మర్రి లలిత, దొడ్డి అండాలు, మారపాక లక్ష్మమ్మ కోయగూర పద్మ, వసంత, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి


- బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు
- జేఏసీ జిల్లా చైర్మెన్ సిహెచ్.లక్ష్మీనారాయణ



తిప్పర్తిలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికులకు పీఆర్సీ జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ సిహెచ్. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి జరుగుతున్న నిరవధిక సమ్మె బుధవారం ఎడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తిప్పర్తి మండల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి, సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి కార్మికుల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న జేఏసీ రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్



నల్లగొండలో..

భీమగాని గణేష్, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, పల్లె నాగరాజు, వెంకటమ్మ ప్రమీల, బుజ్జమ్మ, పీరయ్య, మర్తమ్మ, వజ్రమ్మ, సైదమ్మ, జానమ్మ, మరియమ్మ, అంజమ్మ, పరమేష్, నర్సింహ, లింగయ్య లచ్చయ్య, వెంకన్న, సాయిలు, సైదులు, శేషగిరిరావు, ఇమామ్, మహేందర్, కృష్ణ, మట్టయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో....

సమస్యల సాధనకై గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె బుధవారానికి ఏడవ రోజుకు చేరుకుంది. కార్మికులు మోకాళ్ళ పైన నిలబడి అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ నిరసనలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా 20న



నాంపల్లిలో..

వంటావార్పులు చేస్తామని అయినా కూడా ప్రభుత్వ స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు కాశిమళ్ల రాములు, యూనియన్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఇరిగి ఎల్లేష్, దున్న అనిల్



మర్రిగూడ్లలో..

కుమార్, వడ్డేపల్లి యాదగిరి, కొత్తపల్లి నరేష్, ఉప్పునూతల శ్రీశైలం, చింతా నవనీత, బక్కతోల్ల రేణుక, కళావతి, సైదమ్మ, చింతకింది రాములు, ఈశ్వర్, జిల్లా నరసింహ, పెరిక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి జరుగుతున్న నిరవధిక సమ్మె ఎడవ బుధవారం నాంపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు వంటావార్పు చేశారు. ఈ సందర్భంగా ఆయన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నాంపల్లి మండలం నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, సులోచన, వెంకటయ్య, శంకర్,లక్ష్మణ్, శివ పార్వతమ్మ ఈరమ్మ శివ, ఎల్లయ్య, ఎల్లమ్మ, యాదగిరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సమ్మెలకు టీఎస్ యూటీఎఫ్ మద్దతు

మిర్యాలగూడ : కార్మికుల సమస్యలను



మిర్యాలగూడలో..

పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి కోరారు. గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజనం కార్మికులు చేపట్టిన సమ్మెలకు బుధవారం ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి కనీస వేతనం 19 వేలు ఇవ్వాలని కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు బిల్లులు ఇవ్వాలన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, యూటీఎఫ్ నాయకులు సాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో జీపీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో ర్యాలీగా బయలుదేరి సమ్మె పాల్గొన్నారు. ఈ సదర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, ఊరు పక్క లింగయ్య, పోలేపల్లి రాములు, పెరుమాండ్ల మంజుల, ముత్తమ్మ, ఐతపాక పద్మ, నక్క నరసింహ, గుండెపూరి నరసింహ, ఏడుకొండల లచ్చయ్య, అమ్రాబాద్ సునీత, జిల్లా అమృత, తదితరులు, పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికుల నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె బుధవారం ఏడవ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు మోకాళ్లపై కూర్చుని అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు కొండా వెంకటయ్య, ఎండీ.షకీల్, వర్రే నరసింహ, శివశంకరప్ప, సీఐటీయూ నాయకులు ఎండి.గౌసుద్దీన్, ఎస్.నరసింహ, మంద ఎల్లయ్య, మంద శంకర్, చిక్కుల రమేష్, లింగస్వామి, లింగాల నరసమ్మ, యాదమ్మ పూలమ్మ, శ్యామల పాల్గొన్నారు.



స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించాలి

- ఇంటింటి సర్వే ద్వారా ఓటరుగా నమోదు చేయాలి
- 27న ఈఆర్ఓ నెట్ క్లోజ్
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహణకు ఆరోగ్య కరమైన, స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎన్నికల నోడల్ అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలు, సూపర్ వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో చేరికలు, తొలగింపులు,మార్పులు,చేర్పులు పై దరఖాస్తుల పరిష్కారం పై మండలంల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో 1,747 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఓటర్లను ఇంటింటి సర్వే ద్వారా విచారణ చేసి ఓటర్‌గా నమోదు చేయాలని ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు అర్హులైన ఓటర్ లు ఓటర్ జాబితా లో తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 27 న ఈఆర్‌ఓ నెట్ క్లోజ్ అవుతుందని,ఓటర్ నమోదు,మార్పులు,చేర్పులు,తొలగింపు లు ఇంటింటి సర్వే చేసి విచారించిన పిదప కారణాలు తెలుపుతూ పక్కాగా దరఖాస్తులు పరిష్కరించి ఓటర్ జాబితాలో నమోదు చేస్తూ ఆన్ లైన్‌లో అప్ డేషన్ చేయాలన్నారు. మరణ ధ్రువీకరణ పత్రం విచారించి జాబితాలో మరణించిన, డూప్లి కేట్ ఓటర్ పేర్లు తొలగించాలని, ఈ సందర్భంగా గతంలో తొలగించిన వారి పేర్లు మరో మరు క్షేత్రస్థాయిలో పరిశీలించి పొరపాటుగా తొలగించినట్లైతే తిరిగి ఫారం -6 ద్వారా ఎన్రోల్ చేయాలన్నారు. ఒకే ఇంటినెంబరు పై 6 ఓటర్లకన్నా ఎక్కువగా ఉంటె పరిశీలించి అడ్రస్ తప్పు వుంటే ఫారం 8 ద్వారా సవరణ,ఓటర్ తప్పుగా వుంటే ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. భౌతికంగా ఫైలింగ్ సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. ఫారం-8 ద్వారా మార్పులు,చేర్పులు చేయాలన్నారు. జిల్లాలో పెండింగులో ఉన్న వివిధ ఫారాలను ఏఈఆర్‌ఓ లు, సూపర్ వైజర్లు పరిశీలించి అప్ లోడ్ చేయాలన్నారు. తప్పులు లేకుండా జాబితా రూపొందించుటలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఫారం 6,7,8 అన్ని కూడా అప్ లో నమోదు చేయాలని అన్నారు. వికలాంగులు, ట్రాన్స్ జెండర్ ఓటర్‌లు డేటా తీసుకొని నమోదు అయ్యారా లేదా పరిశీలించి నమోదు,మార్కింగ్ చేయాలని అన్నారు.జిల్లా నోడల్ అధికారులు,నియోజక వర్గ, మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్‌లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ట్రాన్స్ జెండర్ అసోసియేషన్, పెన్షనర్ డేటా తీసుకొని ఓటర్ జాబితాలో లేకుంటే నమోదు చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అదనపు ఎస్పీ కేఆర్‌కే.ప్రసాద రావు, ఆర్డిఓలు, తహాశీల్దార్‌లు, బీఎల్‌ఓలు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



విజయవంతంగా విద్యాసంస్థల బంద్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ విజయవంతమయింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహయ కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వేంకటేష్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్, టీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం సక్రమంగా హస్టల్స్, గురుకులాలకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ఇవ్వలేదనిపేర్కొన్నారు. సోంత భవనాలు లేకుండా గురుకులాలు చాలి చాలని సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. నాణ్యమైన భోజనం అందించలేదు. కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ టీచర్స్ లేరు. రాష్ట్రంలో 24 వేల టీచర్స్ ఖాళీలు ఉన్నాయి. వాటిని భర్తీ చేయడంలేదని పేర్కొన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని, మధ్యాహ్నం భోజనం సౌకర్యాలు లేవని, నిధులు ఇవ్వడం లేదని రాష్ట్రంలో బిల్లులు రాక భోజనం పెట్టకుండా బంద్ అయినా పాఠశాలలు అనేకం ఉన్నాయని దీంతో విద్యార్థులు అవస్థ పడుతున్నారని ఆవేదన చెందారు. తదితర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో బంద్ మాత్రమే కాకుండా రానున్న కాలంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్, జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పవన్, నర్సింహ,రాజు, టీఎస్‌యూ జిల్లా నాయకులు మహమ్మద్ సోయల్, దినేష్, యువరాజ్ అఖిల్, దినేష్, దత్తు, జీమెయిల్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం



నల్లగొండలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై రేవంత‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ గడియారం సెంటర్‌లో రైతులు నిరసన కార్యక్రమం చేపట్టి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతులపై కుట్రపూరితంగా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరి బయటపడిందని, కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఆలంభిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో రైతులు ఎన్ని ఇబ్బందులు రైతు లోకమంతా కూడా ఐకమత్యంతో రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలను పాతాళంలో బొంద పెట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, కనగల్ ఎంపీపీ కరీం పాషా, జెడ్పి ఫ్లోర్ లీడర్, తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రామ్‌రెడ్డి, జేఏసీ నాయకులు జీ. వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్, కటికం సత్తయ్య గౌడ్, బక్క పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడ : పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న రైతు వేదిక నుంచి రాజీవ్‌చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, మాజీ మార్కెట్ కమిటిచైర్మెన్ చిట్టిబాబునాయక్, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, పాక్స్ చైర్మెన్ వేలిశెట్టి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక మున్సిపాలిటీ చౌరస్తాలో బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, కౌన్సిలర్ కోడి వెంకన్న,



చండూరు

చిలుకూరి రాధిక శ్రీనివాస్, అన్నపర్తి శేఖర్, కోన్‌రెడ్డి యాదయ్య, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, ఎత్తపు మధుసూదన్‌రావు, ఉజ్జిని అనిల్‌రావు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ఆర్డీవోగా రవి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ ఆర్డీవోగా ఎస్.రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర ఆర్డీవోగా పనిచేసిన రవి నల్లగొండకు బదిలీపై వచ్చారు. కాగా నల్లగొండ ఆర్డీవోగా పనిచేసిన జయచంద్రరెడ్డి జూన్ 10న బదిలీ కావడంతో ఇంతకాలం మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య అదనపు బాధ్యతలతో నల్లగొండ ఆర్డీవోగా కొనసాగారు. ప్రస్తుత ఆర్డిఓ రవి చెన్నయ్య నుండి బాధ్యతలను స్వీకరించారు.

ఎస్సై రవీందర్‌కు సన్మానం

నవతెలంగాణ-మద్దిరాల



మద్దిరాల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రవీందర్‌ను బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోల్కొండ మల్లేశ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశాలరు.శాలువాతో ఆయన్ను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట ఎస్సీ సెల్ నాయకులు ఉపాధ్యక్షులు కొమ్ము రాజు,సంయుక్త కార్యదర్శి కొండ నగేష్, మైసయ్య తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్‌ఎస్ ఎస్సైగా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్



ఆత్మకూర్‌ఎస్ మండల ఎస్సైగా వెంకటరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. హుజూర్‌నగర్ పట్టణ ఎస్సైగా పనిచేసిన వెంకట్‌రెడ్డి ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా మండలానికి బదిలీ అయ్యారు.ఆత్మకూరు మండలంలో ఏడాదిన్నర కాలంగా పనిచేసిన ఎస్సై యాదవేందర్‌రెడ్డి జిల్లా సీపీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలనాయకులు సహకరించాలని కోరారు.



కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేసి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటివెంకన్నయాదవ్ కోరారు.బుధవారం మండలంలోని సంగెం నుండి 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేఆరు.వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెఆప్పరు.పార్టీలో చేరిన వారిలో జటంగి సైదులు, వెంకన్న, దానయ్య, అప్పయ్య, నాగయ్య, సోమయ్య, బాబు, మధు ఉన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంగరిగోవర్ధన్, టీపీసీసీ సభ్యులు గుడిపాటినర్సయ్య, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధా కిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



జీజేఆర్ కప్ మండలస్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జీజేఆర్ కప్పు గ్రామస్థాయి క్రీడలు పూర్తవగా మండల స్థాయి క్రీడలు మండల కేంద్రంలో బుధవారం ప్రారంభించారు. కాగా వాటిని మంత్రి జగదీశ్‌రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి, మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, జెడ్పీటీసీ నామిడి అనితఅంజయ్యతో కలిసి సందర్శించారు.మండల స్థాయిలో ప్రతిభ చూపిన వారికి నియోజకవర్గస్థాయికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ, మండల ఉపాధ్యక్షుడు కొండజానకిరాములు, సర్పంచ్ చెన్నుశ్రీనివాసరెడ్డి, నాయకులు మామిడి పరంధాములు, ఒగ్గుగోపి, రాధాకృష్ణ, నల్లపు శ్రీను, సోషల్ మీడియా బాలుమల్లు రవి, మామిడి శోభన్, వివిధ గ్రామాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అల్పాహారం అందజేయడం అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, రోగుల బంధువులకు 365 రోజులపాటు అల్పాహారం అందజేయడం అభినందనీయమని వాసవి సుధాకర్ విజియన్ క్లబ్ అధ్యక్షురాలు సోమ పద్మ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త సోమ మురళిమోహన్ రత్న కుమారి ల కుమార్తె భవిరిశెట్టి సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద ప్రజలు వైద్యం నిమిత్తం వస్తుంటారని వారి ఆకలి తీర్చుటకు అల్పాహారం అందజేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సోమా రత్నకుమారి, పైడిమరి కేశవులు,వరుణ్ సాయి, పైడిమరి లక్ష్మణ్, గుడిపాటి నాగరాజు, తీరేటపల్లి సతీష్, జూలకంటి నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌ఫస్టియర్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట



ఐఐటీ,నీట్ అకాడమీ ఎంపీసీ ఇంటర్‌ఫస్టియర్‌లో గునుగుంట్ల నమ్రత యాదవ్ 470/468 స్టేట్ మొదటి ర్యాంక్ సాధించడం అభినందనీయమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు.నల్గొండ జిల్లాకేంద్రంలోని గౌతమి ఐఐటీ,నిట్ అకాడమీ ఎంపీసీ ఇంటర్ ఫస్టియర్‌లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించిన నమ్రత యాదవ్‌ను బుధవారం తన నివాసంలో ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఈటూరు గ్రామం లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టెక్నోడిడ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మెన్ వంగూరి దామోదర్ బుధవారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.అనంతరం పాఠశాలకు సీసీ కెమెరాలను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలనాయకులు పేరాలయాదగిరి,వంగూరి భిక్షం, వంగూరి నాగార్జున,నరేశ్,ఉపందర్, అంజయ్య, గణేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండకు తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తిరుమలగిరి :హనుమకొండ జిల్లాకేంద్రంలో జరిగే ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల అత్యవసర సమావేశానికి బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం నుండి ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కందుకూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ డిమాండ్ చేసింది. వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్‌వర్మ,పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వవిద్యను నిర్వీర్యం చేస్తూ మరోవైపు ప్రయివేట్, కార్పొరేట్ విద్యా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని విమర్శించారు. లక్షల రూపాయల ఫీజుల దోపిడీ ప్రవేటు ,కార్పొరేట్ పాఠశాలలో జరుగుతున్న దోపిడీని అరికట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ ఇవ్వాల్సి ఉండగా రూ.150 ఉన్న చార్జీలను రూ.400 పెంచడంతో విద్యార్థులపై పెనుభారం పడిందన్నారు.మనఊరు మనబడి కార్యక్రమంలో రూ.7 వేల కోట్లు విడుదల చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు, డీఈఓ,డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు దూదిపాల ప్రవీణ్, మేడిపల్లి ఉపేందర్, జేజిరాల సాయి, పవన్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్, తాళ్ల వినయ్,ఉజ్వల్, తరుణ్, బత్తుల వినయ్, గోపి అజయ్, ఏఐఎస్ఎఫ్ గడ్డం నాగరాజు,నందారపు వేణు కొనపర్తి యశ్వంత్, ఉప్పుల అఖిల్, కాసర్ల వంశీ,నకిరేకంటి గోపిచంద్,



సూర్యాపేటలో...

గంగరబోయిన వీరబాబు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్:విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పట్టణంలో బుధవారం ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలలను పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బంద్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి గుగులోతు బాలునాయక్, నాయకులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: కోదాడ పట్టణంలో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్, పీవైఎల్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను బంద్ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నరేష్, ఎం.చందర్‌రావు, చేపూరి కొండలు,డి.రవి, డివిజన్ అధ్యక్షులు దాసరి సాయికృష్ణ, బాబా,అనిల్, సాయి,కల్యాణ్, నందు, వేణు, ఉదయ్, ప్రవీణ్, మనీ ,చరణ్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ :మండలపరిధిలోని ఏపూర్,తుమ్మల పెన్‌పహాడ్,వివిధ గ్రామాలలో ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ,పీడీఎస్‌యూ, పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్,సతీష్, సాయి, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క,పీవైఎల్ మండలకార్యదర్శి కళంచర్ల శ్రీను,పీవైఎల్ గ్రామ శాఖ అధ్యక్షులు కళంచర్ల ఎల్లయ్య ,పీడీఎస్‌యూ నాయకులు మహేష్, లింగయ్య, రాంబాబు, రవి, శైలజ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలను బంద్ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి నరేష్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి డి.రవి, అనిల్, కల్యాణ్, వేణు, ఉదయ్, ప్రవీణ్, శరణ్, రాజేష్, రాజు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రయివేట్, ప్రభుత్వ విద్యాసంస్థలను బంద్‌చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,తమ్మిశెట్టి శివ,చెవుల సంతోష్, హర్ష సాయి, రమేష్ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ సిబ్బంది చేపట్టిన ఆందోళన బుధవారం ఏడవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.కాగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణ బోయిన హుస్సేన్ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల నాయకులు ఎస్.కె.అసన్మియా, కొప్పులవీరారెడ్డి,వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ ,పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు,నాగమణి ,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,నవీన్,సైదులు,రామయ్య,రవి,నాగరాజు, రామారావు,వినోద్,వెంకన్న వీరారెడ్డి,శ్రీనివాసరెడ్డి, శాంతయ్య,నాగేశ్వరరావు, భూపాల్,అంజి,గోపులు, కొండలు,ఎల్లమ్మ,రత్నం, రాములు,ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మేళ్ళచెర్వు : మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.


ఆత్మకూర్‌ఎస్‌లో...

కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె ఏడోరోజుకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీను, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, జీపీ కార్మికులు గుగ్గిళ్ల ఏడుకొండలు, బి.నాగరాజు, పాండురంగయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్ :మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.పాటలు పాడుతూ డప్పు వాయిద్యాలతో నిరసన తెలిపారు.ఈకార్యక్రమంలో తన్నీరు వెంకన్న, అశోక్,



హుజూర్‌నగర్‌లో...

సైదులు యాదగిరి, భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

మునగాల: గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరస్వరాజ్యం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం డిమాండ్ చేశారు. సర్పంచ్ పుల్లూరు ఉపేందర్,జి.పి. జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురమ్మ, నర్సయ్య, భిక్షం, జాని,మౌనిక, నాగేంద్ర, మామిడి వెంకన్న, బజారు, పరుశరాములు, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, రాజేష్, రవి, సైదులు పాల్గొన్నారు.

మోతె: మండలకేంద్రంలో జీపీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.సమ్మెకు బీఎస్పీ కోదాడ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, వీఆర్వోల సంఘం నాయకులు సుకేష్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి,బీఎస్పీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్, దశరథ, సాయి, శ్రీనివాస్‌గౌడ్, జలగం తిరుపతయ్య


పెన్‌పహాడ్‌లో...

అక్కులయ్య, సంతోష్,ఎల్లయ్య, నాగమణి, శాంత, సైదులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని పర్సాయపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో కళాబృందంచే కళాప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ కళాకారులు వెన్నెలనాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము,లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష,వంటెపాక ప్రియాంక పాల్గొన్నారు.

జీజేఆర్‌కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలోని జీజేఆర్ కప్ క్రీడలను ఎంపీపీ మర్ల స్వర్ణలత ప్రారంభించారు.జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఈ క్రీడల్లో మండలంలోని అన్ని గ్రామాలలో ఇటీవల నిర్వహించిన గ్రామస్థాయి క్రీడల్లో ఎంపికైన జట్లు మండల స్థాయిలో ఆడనున్నాయి. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కొనతం సత్యనారాయణరెడ్డి, మండలఅధ్యక్షులు తూడి నర్సింహారావు, బత్తుల రాజేంద్రప్రసాద్, ముద్దం కృష్ణారెడ్డి, వీరారెడ్డి మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మం, కానాల మల్లారెడ్డి వెంకటరెడ్డి, హెచ్ఎం శంకర్‌నాయక్, క్రీడ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంపీపీని పరామర్శించిన ఎంపీ బడుగుల

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంపీపీ నెమ్మాది భిక్షం సూర్యాపేటలోని శివజ్యోతి ఆస్పత్రిలో కాలుకు ఇటీవల శస్త్రచికిత్స చేపించుకోని చికిత్స పొందుతుండగా ఎంపీ బడుగులలింగయ్య యాదవ్ ఆస్పత్రికి విచ్చేసి ఎంపీపీని పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని, ఆహారపు అలవాట్లను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్, నెమ్మాది కృష్ణ, డా రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గత 22 సవంత్సరాలుగా ఎంతో ఓర్పుతో, సామాజిక బాధ్యతతో వెయ్యి రూపాయల పారితోషికంతో ప్రభుత్వ బడులలో పని చేసే మధ్యాహ్న భోజనం వండే కార్మికుల పట్ల ఏంతో ఉదాసీనంగా తెలంగాణ ప్రభుత్వం చూస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులల్లో చదువు కునే పేద విద్యార్థుల డ్రాప్ ఔట్ తగ్గించసాలనే లక్ష్యం తో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ఎంతో కష్టమైన జీత భత్యాలు లేకున్నా అప్పులు చేసి ఏజెన్సీలు నిర్వహిస్తున్న కార్మికులు ఏండ్ల తరబడి 22 వేల రూపాయల వేతనాలు పెంచాలని,ప్రతి బడిలో వంట గదులు నిర్మించా లని, ప్రతి మహిళ కార్మికురాలికి రెండు జతల కాటన్ చీరలు ఇవ్వాలని,గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇవ్వాలని, పెరుగుతున్న ధరల తగ్గట్టుగా గుడ్డు ధర,చెల్లించాలని, పెండింగ్ వేతనాలు, ఏజెన్సీ బకాయిలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచినట్లు గా మూడు వేలు ఇవ్వాలని,ఈ నెల 10,11,తేది వరకు మండల స్థాయిలో నిరసన ప్రదర్శనలు నిర్వహించి 12 తేదీన కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందని నె మ్మాది తెలిపారు.... కనీసం బ్రతకడానికి కావాల్సిన వేతనం కూడ ఇవ్వక పోవడం ఏమిటని ప్రశ్నించారు.... ఏజెన్సీల కార్మికులు అప్పులు చేసి వంట చెసి పిల్లలకు పెడుతూ ఉండడం వల్ల డ్రాప్ ఔట్ తగ్గిందని, అంత కష్ట పడ్డ కాని దినసరి కూలి చేసే కార్మికుల కంటే మధ్యాహ్న భోజనం చేసే కార్మికుల బ్రతుకులు దుర్భలంగా ఉన్నాయని పెరుగుతున్న ధరల అనుగుణంగా వేతనాలు పెంచి ప్రభుత్వ హాస్టళ్లలో ఇచ్చే విధంగా వంట సరుకులు అందజేయలన్నారు..శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు యాక లక్ష్మి మాట్లాడుతూ పేద వర్గాల నుండి వచ్చిన మహిళలు కూలికి పోలేక, వంట చేయలేక దిక్కు తోచని స్థితిలో మహిళలు ఉన్నారని తెలిపారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, సాయికుమార్, మధ్యాహ్న భోజనం జిల్లా అధ్యక్షురాలు గీత, తిరుపమ్మ అన్నపూర్ణమ్మ నాగమ్మ, మణెమ్మ, రాములమ్మ, నర్సమ్మ, వెంకటమ్మ,పాల్గొన్నారు.



నూతన ఎస్ఐకు సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింగ్‌వెంకన్నగౌడ్‌కు బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బొకే ఇచ్చి స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు, మాజీ మండల ఉపాధ్యక్షులు భూక్యా చిత్రంజన్, ధర్మపురం మాజీ ఎంపీటీసీ వావిళ్ల రమేష్, గోపాలదాసు వీరయ్య, నెమ్మాది వీరబాబు, గంధమల నాగార్జున, దండంపల్లి సత్యనారాయణ, షేక్ సుభాను, భూక్యా బాబు, మామిడి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పార్వతి భీమలింగేశ్వర శివాలయంలో ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ అయినట్లు ఆలయ నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ హైదరాబాద్ నుండి ఈ నోటిఫికేషన్ జారీ అయ్యిందన్నారు.ఆసక్తి గలవారు 20 రోజుల్లోగా సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.



దళితుల్ని మభ్యపెడుతున్న కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ-నేరేడుచర్ల

దళితుల్ని బీఆర్ఎస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ ఆరోపించారు.బుధవారం మండలంలోని వైకుంఠాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కొంతమందికి ఎస్సీ కార్పొరేషన్ లోన్లు మంజూరై రెండేండ్లు కావస్తున్నా శాంక్షన్ లెటర్ పంపించి డబ్బులు ఇంత వరకు అకౌంట్‌లో జమ కానీ వారిని కలిసి మాట్లాడారు.లోన్లు మంజూరైన వారు రెండేండ్లుగా ఎదురుచూస్తున్నారని ఆరోపించారు.అసలు లోన్ వస్తుందా..? లేదా అనే సందిగ్ధంలో పడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో బాధితురాలు వనపట్ల శోభ, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి,మండల అధ్యక్షులు తకెళ్ళ నాగార్జున, పోలే వెంకటేశ్వర్లు, మధు తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాల్టీ పరిధిలో 08 వార్డులో ఎఫ్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.20 లక్షలతో,13 వార్డులో డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి 10 లక్షల రూపాయలతో సీసీరోడ్డు నిర్మాణపనులను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్ల శ్రీలత, మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరితతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌చైర్మెన్ నాగండ్ల శ్రీధర్,డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంథాలయచైర్మెన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మెన్ యామిని వీరయ్య తాళ్లూరి సాయి,బీఆర్ఎస్ నాయకులు వల్లంశెట్లరమేశ్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, నులువ యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని టంగుటూరు,గుండ్ల గూడెం,శివాలాల్ తండా గ్రామాల్లో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య బుధవారం మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ లోచేరారు. ఈ కార్యక్రమంలో మహిళ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటస్వామి మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టౌన్ అధ్యక్షుడు ఎజాస్ ,మాజీ సర్పంచ్ దూసరి విజయ ,మండల ఉపాధ్యక్షు మామిడాల ఆంజనేయులు, సారాజిపేట గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

కండ్లకు గంతలుకట్టుకొని స్వీపర్ల నిరసన

నవతెలంగాణ -భువనగిరి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జెడ్పీ కార్యాలయం ఎదుట స్కూల్ స్వీపర్లు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ నెలకు రూ. 1623 నుండి 4000 మాత్రమే ఇస్తే కుటుంబం ఎలా గాడుస్తుందని ప్రశ్నించారు .పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.27 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ, ఉపాధ్యక్షులు బైరు జంగయ్య, సహాయకార్యదర్శి ఐ వెంకటేష్, కోశాధికారి తుమూకుంట రమేష్,కార్యవర్గ సభ్యులు బాలమని, తడక బిక్షపతి,మల్లెల స్వామి, వి బిక్ష పతి పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలివ్వాలి



నవతెలంగాణ- బీబీనగర్

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె ఏడవ రోజు చేరుకోవడంతో సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 19000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బంజీరాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మిషన్ భగీరథ నాయకులు బాలరాజ్ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మండడి దేవేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష బాలయ్య, ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు ఉమర్, సురేష్, మండల ఉపాధ్యక్షులు సిలువేరు రమేష్, నాయకులు మునీశ్వర్ రెడ్డి, మార్కండేయ బండి మల్లేష్, సంతోష్ కుమార్, సునీత, పల్లవి, పావని, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు డిమాండ్ చేశారు. బుధవారం మండలం కేంద్రంలో కొనసాగుతున్న కార్మికుల సమ్మె వద్ద ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆటపాట మాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ మండలి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుదేశపాక రవి, మండల ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు, కొమ్ము స్వామి రుద్రపల్లి రామలింగం, సైటీయూ నాయకులు రాధారపు మల్లేశం, సీఐటీయూ నాయకులు ఎడవెల్లి ఎల్లయ్య,కొండే నర్సింహ,ఆంజనేయులు,తాల్లా సత్తయ్య ,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ.ఇక్బాల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ మొరిగాడి రమేష్ రైతు సంఘం నాయకులు సూద గాని సత్య రాజయ్య ,ఘనగాని మల్లేష్ , పిక్క గణేష్ ,డీవైఎఫ్ఐ నాయకులు చేన్న రాజేష్ ,ఎండి.మతిన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మండలకేంద్రంలో జీపీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు బుధవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి మద్దతు తెలిపి కార్మికులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య ,శారాజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, సిపిఎం మాజీ మండల కార్యదర్శి రమేష్ ,నాయకులు ఘనగాని మల్లేష్, కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధ వారం ఏడవ రోజు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డబోయిన ఐలయ్య , శంకర్, ఎల్లేష్, పెంటయ్య ,బుజ్జమ్మ ,అనిత , రేణుక, పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా నిద్రావస్థలో ఉందని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సిరెడ్డి విమర్శించారు.బుధవారం మండలకేంద్రంలో కార్మికుల సమ్మెకు మద్దతుగా తెలుపుతూ మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మారయ్య, గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక నాయకులు చంద్రకాంత్,లోడ యాదయ్య,మెరుగు యాదయ్య,కార్మిక నాయకులు భద్రగోని వెంకటేశం,ఏర్పుల సైదులు,ఎర్ర లక్ష్మయ్య,నందిపాటి అండాలు, సుర్వి మాధవి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: మండలకేంద్రంలో జీపీకార్మికులు చేపట్టిన సమ్మెకు ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ , సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మండల సహాయ కార్యదర్శి హేమలత ,మండల కార్యదర్శి పోచయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెర్రి యాకయ్య, మల్లయ్య ,గడ్డం వెంకటేష్, యాదగిరి, పూలమ్మ, మీనమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుడూర్ : మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని బుధవారం బీఎస్పీ రాష్ట్ర నాయకులు ఊట్కూరి పరుశరామ్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు శివరాజ్ ,వంశీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు కళ్యాణ్ ,వినయ్, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె బుధవారంతో ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెల్మర్తి నర్సింహా, గుడ్డేటి పాపయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శ్రీశైలం మద్దతు తెలిపారు. కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సమ్మెలో మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ పారిశుధ్య కార్మికులు, లక్ష్మీకాంత్, యాదగిరి ,రాములు,బాలయ్య, సతయ్య పాల్గొన్నారు.

మోత్కూరు:గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం ఏడో రోజుకు చేరుకోగా కార్మికులు మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, నాయకులు దడిపెల్లి ప్రభాకర్, పానుగుళ్ల రమేష్, పిట్టల చంద్రయ్య, పంచాయతీ కార్మికులు సూరారం నాగయ్య, కొంపెల్లి అంజయ్య, వేముల సుదర్శన్, పరశురాములు, బుగ్గయ్య, ధనుంజయ్య, మల్లేష్, స్వామి, శైలజ, వెంకన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని బీజేపీ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దీటి సందీప్, గుదె మధుసూదన్, జక్కుల రామాదవ్, రాధారపు మల్లేష్, గుంటి సతీష్, నల్లబోగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతమైంది. విద్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో వామపక్ష విద్యార్థి సంఘాలు ర్యాలీలు నిర్వహించాయి. జిల్లాకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి ,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఈర్ల రాహుల్, చింతల శివ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్ ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు ఈర్ల కార్తీక్ నాగారం శివ నేలిగొండ సాయిచరణ్, నెలిగొండ వినయ్, అజయ్, వెంకటేష్ ఏఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సింగార సందీప్ నాయకులు చంద్రశేఖర్ అరవింద్ కోమల్ రామ్ చరణ్ గణేష్ బాలసాయి భాను ప్రసాద్ ధనుష్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలలోని శారాజిపేట, టంగుటూరు గ్రామాల్లో, మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక, జూనియన్‌కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, మాధాని నవీన్ , ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కంతి విక్రం ,సభ్యులు కాముని ప్రణయ్ ,మహేష్ ,ప్రదీప్, పీడీఎస్‌యూ నాయకులు మధు, మహేష్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని బుధవారం మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సాయినాథ్, అధ్యక్షుడు సిద్ధగోని పరమేష్ ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోదాసు అజయ్,ఇట్టామోని శశిధర్ ,దుర్గాప్రసాద్, నందు, తదితరు పాల్గొన్నారు.



వలిగొండ : వలిగొండ మండల వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రయివేటు విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,నాయకులు మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబసు మండల సహాయ కార్యదర్శి పోలేపాక విష్ణు మండల నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్ వేముల రమేష్ ,బలరాం,బుగ్గ సంపత్ , ప్రేమ్ చంద్ ,సంజయ్ మనోజ్ శశి శివ తదితరులు పాల్గొన్నారు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ- భువనగిరి రూరల్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయభాగ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులకు గుర్తింపు కార్డులు, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు బల్లాడి వెంకటమ్మ, పావురాల అర్చన, అంజమ్మ , జ్యోతి, రమా, జయమ్మ, రాములమ్మ, అఖిల పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఎంఆర్‌సీంప భవనం ఎదుట నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాలో ఆయన మాట్లాడారు. కార్మికులకు గౌరవవేతనం పెంచాలని, మెనూ చార్జీలు పెంచి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మారయ్య,మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు చింతకింది చంద్రమ్మ, కార్యదర్శి ఎండి ఉస్మాన్,ఉపాధ్యక్షులు పుష్పలత,చింతకింది భాగ్యమ్మ,కట్టెల పద్మ పాపగంటి స్వరూప తదితరులు పాల్గొన్నారు .



కేసీఆర్ దిష్టిబొమ్మలు దహనం



నవతెలంగాణ - భువనగిరి

పట్టణకేంద్రంలో బుధవారం సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పీసీసీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ దొనకొండ వనిత కుక్క దూగ సోమయ్య చిక్కుల వెంకటేష్ కోట పెద్ద స్వామి ఆదినారాయణ పట్కూర్ సత్యనారాయణ పిట్టల బాలరాజ్ బీసుకుంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జనగామ ఉపేందర్ రెడ్డి, బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,ఎంపీపీ గంధమల అశోక్, ఆలేరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, కే. వెంకటేశ్వరరాజు, ఆలేరు పట్టణ,మండల ,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామన్నపేట:మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్



దిష్టిబొమ్మను కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.జమిరోద్దీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టే కృష్ణమూర్తి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మహబూబ్ అలీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగురుకు శివ, మండల యువజన కాంగ్రెస్ కన్వీనర్ మహమ్మద్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం:కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు ఏపూరు సతీష్, సీనియర్ నాయకులు బంధువుల బాలకృష్ణ, రాసమళ్ళ యాదయ్య ,అక్బర్ అలీ, జింకల మారయ్య,రతిపల్లి యాదయ్య , మండల కమిటీ ఎర్ర వెంకటేశం, జెల్ల మార్కొండేయ, ఉదావత్ పాండు నాయక్, బొల్లు సత్యం , మానుపటి సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్:మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ మాజీ అధ్యక్షులు భరత్ గౌడ్, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరె యాదగిరి గౌడ్, కలకుంట్ల బాల్ నర్సయ్య గౌడ్, హరీష్, కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం



నవతెలంగాణ -తుర్కపల్లి

24 గంటల ఉచిత కరెంటును అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వాసాలమర్రి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని, మూడు అంగన్వాడీ కేంద్రాల భవనాలకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం వాసాలమర్రి గ్రామంలో రూ.కోటీ65 లక్షలతో నిర్మించిన నూతన సబ్ స్టేషన్ ను జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 9 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామంలో గతంలో 103 ఎకరాలు విస్తీర్ణం సాగు కాగా ఇప్పుడు 1127 ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. మిషన్ కాకతీయ మిషన్, భగీరథ తోపాటు పుట్టిన పాప నుండి చనిపోయే వ్యక్తి వరకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు.అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు రైతులపై చిన్నచూపు చూస్తున్నారన్నారు. చేనేత, గీత కులవృత్తులకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు .వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు కరెంటు షాక్ కొడుతుందని అన్నారు . రైతుబంధు, రైతు బీమా తో పాటు వాసాల మర్రిలో 312 ఆసరా పెన్షన్లు, 36 బీడీ కార్మికుల పెన్షన్లు, 75 మందికి దళిత బంధు పథకం అమలు చేసినట్టు తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా దళిత బంధుతో ఎదిగినారని అన్నారు. గ్రామంలో చనిపోయిన 13 మందికి రైతు బీమా అందించినట్లు తెలిపారు. గ్రామంలో 10 కోట్ల 14 లక్షల 12 వేల రూపాయలు రైతుబంధు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ,సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ ,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, పీఏసీఎస్‌చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విన్నపరెడ్డి నరేందర్ రెడ్డి, సీడీపీఓ చంద్రకళ ,ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ఎస్ఈ, శ్రీనాథ్, డి ఈ మల్లికార్జున్, ఏడి ఆనంద్ రెడ్డి ,ఏఈ బిక్షపతి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు నాంసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్ రెడ్డి ,వెన్నకుచి రామ్మోహన్ శర్మ, ఇమ్మడి మల్లప్ప ,నాగారం మహేందర్, కో ఆప్షన్ రహమత్, పీహెచ్‌సీ డాక్టర్ సుధీర్ రెడ్డి ,ఎంఈఓ జంగిటి కృష్ణ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,అంగన్వాడీ టీచర్లు, విద్యుత్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు

గొర్రెల పంపిణీలో జోక్యం చేసుకోవద్దు

- **జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దే పురం రాజు**

భువనగిరి : గొర్రెల పంపిణీ పథకంలో ప్రజాప్రతి నిధులు చేసుకోవద్దని జీఎంపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. బుధవారం భువనగిరిలోని ఆ సంఘం కార్యాలయంలో దయ్యాల నర్సింహ అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో మొదటి విడతలో గ్రామసభలు నిర్వహించి లాటరీ పద్ధతిలో ఎంపికైన వారికి ప్రాధాన్యత క్రమంలో గొర్రెల పంపిణీ జరిగేటట్లు చర్యలు చేపట్టాలని,గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని అందుకు సరిపడా నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, మద్దెపురం బాల నర్సింహ, సహాయ కార్యదర్శులు ఎల్లంల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు పాక జహంగీర్ పాల్గొన్నారు

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ -ఆలేరు రూరల్

పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికా లోని తానా సభలో తెలంగాణలో రైతులకు 24గంటలు అనవసరమని మూడుగంటలు ఇస్తే చాలు అని వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపి రెడ్డి, సర్పంచ్ కోటగిరి జయమ్మ ,ఆలేరు వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్ యాదవ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరకొప్పుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.మండలంలోని గుండ్ల గూడ, గొలనుకొండ, శర్బనాపురం, శారాజిపేట ,టంగుటూరు, గ్రామాల్లో బుధవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఎస్ రెడ్డి మహేందర్ రెడ్డి, బైరపాక లక్ష్మి, బండ పద్మ పర్వతాలు, ఉప సర్పంచ్ నీల రామన్న, గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్ కుమార్ ,అంగడి బిక్షపతి, బాకీ శ్రీను ,పిఎసిఎస్ డైరెక్టర్ సుందర్ నాయకులు ప్రశాంత్ ,నాగరాజు, రజనీకాంత్ ,సుప్రదీప్ ,కర్ణాకర్, మధు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కాటంరాజు, కౌన్సిలర్ నాగరాజు, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, వంగపల్లి ఉపసర్పంచ్ రేపాక స్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, కళ్లెం స్వాతి, బాబా తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, అల్మాసిపేట కిష్టయ్య, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, తాడూరి పరమేష్, బొడిగె బాలకృష్ణ, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం: రైతాంగానికి మూడు గంటల విద్యుత్ అవసరం అంటూ రైతు వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్ చందర్ రెడ్డి, జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, పార్టీ జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, మన్నె ఇంద్రసేనారెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు,కత్తుల లక్ష్మయ్య , రైతు సమన్వయ సమితి నాయకులు జెక్కిడి యాదిరెడ్డి,సర్పంచులు సర్వి యాదయ్య, ఒగ్గు గణేష్, దోనూరి జైపాల్ రెడ్డి,మైల యాదవ రెడ్డి, సామల భాస్కర్,కట్టెల, బిక్షపతి, ఎంపీటీసీ సభ్యులు ఆంబోతు రాజు, నర్రి నరసింహ పావని, ఈసం యాదయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

అంజనేయులు ఆశయసాధనకు కృషిచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని సీపీఐ(ఎం) నాయకులు మద్దోజు అంజనేయులు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం గ్రామంలో మద్దోజు అంజనేయులు రెండో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తడక పారిజాతమోహన్, సర్పంచ్ చౌట వేణుగోపాల్, కుటుంబసభ్యులు అరుణ, పాండు, ప్రవీణ్, మండలకమిటీ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, సప్పిడి రాంరెడ్డి, గుర్రం కృష్ణ, బుట్టి కృష్ణ, పుల్లయ్య, బత్తుల వేణు, నిమ్మల నర్సింహ పాల్గొన్నారు.

'పెన్షనర్ల జేఏసీ మహాధర్నా విజయవంతం'

నవతెలంగాణ- భువనగిరిరూరల్

పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్, ఇందిరా పార్కులో నిర్వహించిన మహా ధర్న కు ఆలేరు , భువనగిరి నుండి టాప్రా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. బుధవారం స్థానికంగా వారు విలేకర్లతో మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలుచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు, అధ్యక్షులు కడారు రమేష్ బాబు, జిట్ట భాస్కర్ రెడ్డి, ఎం బాలేశ్వర్, డి బాల నరసయ్య, శ్రావణ్ కుమార్, బుచ్చిరెడ్డి, వీశం యాదగిరి, బాబురావు, రాంరెడ్డి, నర్సింహా రావు, దార్ల నర్సయ్య, గుండు జగ న్మోహన్, బుగయ్య, బిక్షపతి పాల్గొన్నారు .

ఆరోతరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరో తరగతిలో ఖాళీ సీట్లను నింపుటకు దరఖాస్తులు ఆహానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ జీ.ప్రమీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి పూర్తయి ఆసక్తి కలిగిన విద్యార్థులు పాఠశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.వివరాలకు 9133033320, 7981046143 సంప్రదించాలని తెలిపారు.

సీఎంరిలీఫ్ ఫండ్ నిరుపేదల పాలిట వరం

నవతెలంగాణ-తుంగతుర్తి

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.బుధవారం మండలపరిధిలోని రావులపల్లి గ్రామంలో కసరబోయిన మహేష్ తండ్రి సోమయ్యకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.40,500 చెక్కును అందజేసి మాట్లాడారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడ్లవెంకన్న,మోడెం వెంకన్న, గడ్డం ఉప్పలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ప్రసాద్, చింతకుంట మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేస్తా

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తానని సీఐ అశోక్ రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అసంఘీక కార్యకలపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.శాంతిభద్రతల విషయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ఎటువంటి ఇబ్బందులు,అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు చేపడతామన్నారు.ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన రూరల్ సీఐకు రూరల్ ఎస్సై సాయిరామ్,విష్ణుమూర్తి ,సిబ్బంది అభినందనలు తెలిపారు.



ఘనంగా సీత్లా పండుగ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని వివిధ తండాలలో సీత్లాభవాని పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని మొరసకుంట తండాలో నిర్వహించిన కార్యక్రమంలో తండాకు చెందిన జవహర్ బాల్‌మంచ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ భూక్యా శివనాయక్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పశువులు బాగుండాలని తమ దైవమైన శీతల భవానిని ప్రార్థించే పండుగే సీత్లా భవాని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగు నాయక్, వీరేష్, వెంకన్న, అశోక్, సురేష్, శేఖర్, చిరు, నరేష్, కిషన్, వెంకన్న, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా న్యూబంజారాహిల్స్ తండాలో నిర్వహించిన కార్యక్రమములో సర్పంచ్ భిక్షం మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని గిరిజన గ్రామాలలో ఈ పండుగ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ధరావత్ హుస్సేన్, అంజి, ధరావత్ సక్రు, దేవల తదితరులు పాల్గొన్నారు. జల్మాల్‌కుంట తండాలో నిర్వహించిన కార్యక్రమములో సర్పంచ్ రేచల్ నాగేందర్, రవీందర్, సైదులు, సైదా, ప్రేమ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.గుడేపుకుంటతండాలో బీజేపీ మండల నాయకులు నరహరి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

పట్టణ అభివృద్ధి పనులకు అనుమతిఇవ్వాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ అభివృద్ధి పనులకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మీనారాయణ కలెక్టర్ వెంకట్రావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతేడాది జులై 15వ తేదీన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణంలోని 35 వార్డులలో రోడ్లు,డ్రయినేజీ కాల్వల నిర్మాణం కోసం కౌన్సిల్ తీర్మానం చేసిన రూ.167.50 లక్షల పనులకుగాను, ఎల్ఆర్ఎస్ ఫండ్‌ను వినియోగించుకునేందుకు అనుమతి మంజూరు చేసి పట్టణఅభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, గుండపునేని పద్మ నాగేశ్వరరావు, తీపిరిశెట్టి రాజు తదితరులు ఉన్నారు.

మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం

నవతెలంగాణ-అర్వపల్లి

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్, దాసరి సోమయ్య, యువజన కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ శివ, నసీర్‌గౌడ్, లోయపల్లి గ్రామశాఖ అధ్యక్షులు అంజియాదవ్, కాసర్లపహాడ్ గ్రామశాఖ అధ్యక్షులు లింగరాజుయాదవ్, యూత్ కాంగ్రెస్ జాజిరెడ్డిగూడెం గ్రామఅధ్యక్షులు నోముల నరేష్,యువజన కాంగ్రెస్ నాయకులు బింగి శ్రీకాంత్,కుంభం సతీష్,కోటిప్రసాద్,నరేష్‌యాదవ్,మనోహర్,సంపత్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడంతో పాటు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్,కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, ఎడవల్లి వీరబాబు,జక్కుల మల్లయ్య, గొట్టముక్కల రాములు, కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి, నంది రెడ్డి ఇంద్రారెడ్డి,ముషం సత్యనారాయణ, బెల్లంకొండ గురవయ్య గౌడ్, మేళ్లచెరువు ముక్కంటి, పోతన బోయిన రామ్మూర్తి, సప్పిడి సావిత్రి,బంటు సైదులు, కంకణాల పుల్లయ్య, బెల్లంకొండ వెంకట నారాయణ, రేపాకుల కోటయ్యతదితరులు


హుజూర్‌నగర్‌లో...

పాల్గొన్నారు.

కోదాడరూరల్ : విద్యుత్ కొనుగోళ్ళలో రూ.వేల కోట్లలో భారీ అవినీతి జరిగిందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావులు అన్నారు.పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు.ఈ


సూర్యాపేటలో...

కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, కర్రి సుబ్బారావు,షాబుద్దీన్, గంధం యాదగిరి, వరప్రసాద్ రెడ్డి, డేగ శ్రీధర్,పిడతల శ్రీను,పాలూరి సత్యనారాయణ,కాంపాటి శ్రీను,బాగ్దాద్,భాజాన్, రజనీకాంత్,మాతంగి బసవయ్య, సైది బాబు, దాదావలి, కంబాల ప్రసాద్, బాబా,ఖాజా గౌడ్,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేశ్, మండలనాయకులు రామోజీ,దుప్పెల్లి అబ్బాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బాకీ సజ్జన్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కుర్ర శ్రీను, పేరాల నరేష్, మామిడాల గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగయ్య, నాయకులు వనగండ్ల వీరేష్,కంబాల రాకేష్, గణేష్, యశ్వంత్,కత్తుల రాకేష్, మహేష్, కందుకూరు సంతోష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తపెల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంలోని విద్యుత్‌సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, తొనూకురి సైదులు, జటంగి గణేష్‌యాదవ్, ఇమ్మిరెడ్డి మహేష్,ఉప్పుల శ్రీను, నకిరేకంట్ మధు, యాస సునీల్, బాణాల మల్లారెడ్డి, కుంటాల చంద్రారెడ్డి, గుగులోతు కృష్ణా, ఉప్పుల మురళి, విరమల్ల బాను, యాస చంద్రశేఖర్, మారగాని వెంకటేష్, గొడుగు మహేష్, శ్రీను, మరికంటి అశోక్, బొల్క సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చే మాట వట్టి బూటకమని కాంగ్రెస్ జిల్లా నాయకులు అన్నారు.టీపీసీస అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు..అనంతరం పోలీసులు ధర్నాను భగ్నం చేసి కాంగ్రెస్ నాయకులు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్,జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, హరిబాబు, పిచ్చయ్య, దొంతిరెడ్డి పద్మ, కొమ్ము శ్రీను, ఓరుగంటి నాగేశ్వరరావు, దొంగరి మంగమ్మ, రాంగోపాల్, సీహెచ్.సౌజన్య, గుండాఫణికుమారి, ధనుంజయనాయుడు సతీష్, ప్రదీప్, ఎడ్ల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మునగాల పీఏసీఎస్ చైర్మెన్ కందిబండ సత్యనారాయణ,బీఆర్ఎస్ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పులయుగంధర్‌రెడ్డి, ఉడుం కృష్ణ, తొగరు తారాములు, గన్న నర్సింహారావు,ఎల్‌పీ.రామయ్య, నల్లపాటి నాగరాజు, ఎల్‌పీ.వెంకయ్య, చిర్రా శ్రీను, నవీన్‌రెడ్డి, ఎల్.రాజేశ్, కొండా రామాంజనేయులు, గురుమూర్తి, శ్రీను, ప్రభాకర్, రవి, పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండలపరిధిలోని కాపుగల్లు శివారులోని తోగర్రాయి సబ్‌స్టేషన్ సమీపంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ లు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు, మండలనాయకులు పాల్గొన్నారు.

పట్టణంలోని రంగాథియేటర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల నిరసిస్తూ మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందునాగేశ్వర్‌రావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటిదప్మమధుసూదన్, పార్టీ మాజీ అధ్యక్షులు కుకడపు


నేరేడుచర్లలో...


మునగాలలో...

బాబు,కౌన్సిలర్లు కోట మధు, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, గుండెల సూర్యనారాయణ, ఖాజా మొయినుద్దీన్, చింతలనాగేశ్వరరావు, మేదర లలిత,నెమ్మది దేవమణి,గ్రంధాలయ చైర్మన్ రహీం,సంపేట.ఉపేందర్, పోటు.రంగారావు,గంధంపాండు, బత్తులఉపేందర్, ఇమ్రాన్‌ఖాన్,బీఆర్ఎస్వీ అధ్యక్షులు వంశీనాని, ముస్తఫా,అబిధర్‌నాయుడు, సంగిశెట్టి గోపాల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చల్లా శ్రీలతరెడ్డి, అరిబండిసురేష్‌బాబు సమక్షంలో రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగేండ్ల శ్రీధర్, డీసీసీబీచైర్మెన్ దొండపాటిఅప్పిరెడ్డి,గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, మత్స్య శాఖ చైర్మెన్ యామిని వీరయ్య,6వ వార్డ్ కౌన్సిలర్ తాళ్లూరి సాయి,14వ కౌన్సిలర్ వేమూరి నాగవేణి నారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లం చెట్ల రమేష్ బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, ఇంజమూరి రాములు, ఇంజమూరి మల్లయ్య పాల్గొన్నారు.

అనంతగిరి: రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను రైతులు, ప్రజలు ప్రతీ ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మండలకేంద్రంలో ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వేనేపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ

గౌడ ఐక్య సాధన సమితి జిల్లా మీడియా కన్వీనర్‌గా సాగర్

.నవతెలంగాణ- ఆలేరు రూరల్

గౌడ ఐక్య సాధన సమితి జిల్లా మీడియా కన్వీనర్‌గా మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన దూడల సాగర్‌ను గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ నియామించారు. బుధవారం హైదరాబాదులోని గోల్కొండ కోటలో గీతా కార్పొరేషన్‌చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్ సాగర్ కు నియామక పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలోబీసీ కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్, బాలగోని బాలరాజ్ గౌడ్, పల్లె లక్ష్మణ్ గౌడ్, పొన్నం నారాయణ గౌడ్, బింగి ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు

నవతెలంగాణ -తుర్కపల్లి

మండల కేంద్రంలో బుధవారం పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు తీసుకొని, పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మ రవీందర్ ,జిల్లా ప్రచార కార్యదర్శి పెండెం రవి, సభ్యులు పెండెం రాములు పెండెం శంకర్ ,పెండం రాజు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ- భువనగిరి

స్థానిక అర్బన్ కాలనీలోని పద్మశాలి భవనంలో బుధవారం చేనేత కార్మికుకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ 40శాతం యారన్ సబ్సిడీ గ్రూపుల ద్వారా యథావిధిగా కొనసాగించాలన్నారు. గుంత మగ్గం కలిగిన కార్మికులకు స్టాండ్ మగ్గం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏడీ విద్యాసాగర్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జయరాం, ఎడిఓ కిషన్, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి బిక్షపతి, నాయకులు అమృతం ఆంజనేయులు , గౌరవ అధ్యక్షురలు బడుగు నారసింహ , బడుగు శంకర్ , కూరపాటి అంజయ్య ,యాదగిరి పాల్గొన్నారు.

రూ. 5లక్షల ఎల్‌ఓసీఅందజేత

నవతెలంగాణ- బీబీనగర్

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన ఎర్కల బాస్కర్‌కు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.5 లక్షల ఎల్‌ఓసీని బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిడి గణేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కొండమడుగు ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్, వాకిటి సత్యనారాయణ రెడ్డి, పార్టీ మండల ప్రచార కార్యదర్శి అశోక్, ములగరం పాండు, ఆంజనేయులు, బాలరాజ్, తదితరులు. పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలకేంద్రానికి చెందిన జూపల్లి మంజులకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.2లక్షల ఎల్‌ఓసీ చెక్కును బుధవారం జూపల్లి అశోక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ గూదె బాల నరసయ్య ,జూపల్లి భరత్ ఉప సర్పంచ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్, దంతపల్లి సత్తిరెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గొల్నేపల్లి గ్రామ సర్పంచ్‌కు అవార్డు ప్రదానం

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని గోల్నేపల్లి చెందిన సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డికి గ్రామాఅభివృద్ధితో పాటు, ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వత కళానిలయం అధ్యక్షులు చీరాల ప్రకాష్ చేతులమీదుగా మంగళవారం ఐరావతం జాతీయ అవార్డు అందుకున్నారు. ఆయనున్న శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు.

మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

నవతెలంగాణ -రామన్నపేట

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 7 రోజులుగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించి, మీ సమస్యల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ తో, మంత్రి కేటీఆర్ తో మాట్లాడతానని వారికి ఆయన హామీ ఇచ్చారు. కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగానే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మోత్కూరు

మున్సిపల్ కేంద్రానికి చెందిన గుంటి ఆనందం కుమారుడు అశోక్ కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.36 వేల చెక్కును బుధవారం బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకుడు మర్రి అనిల్ కుమార్,నాయకులు బోడ శ్రీను, మర్రి ఆనందం, గుంటి దేవా, నల్ల ప్రభాకర్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, సోమయ్య, కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వస్తే అన్ని పథకాలూ రద్దు

• ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -రామన్నపేట

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జోస్యం చెప్పారు. బుధవారం మండలంలోని దుబ్బాక గ్రామంలో రూ.40 లక్షలతో, మునిపంపుల గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు 17 లక్షల రూపాయల ఎంపీటీసీల నిధులతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయ ముఖ తోరణాన్ని, ప్రహరీ గోడను ప్రారంభించారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 24 మందికి రూ.14 లక్షల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. వివిధ గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అమలవుతున్న 24 గంటల ఉచిత విద్యుత్ దండగ మూడు గంటలు సరిపోతాయని అంటున్నారన్నారు. ఊరు అన్నప్పుడు సమస్యలు ఉంటాయి, ప్రతి సమస్యను క్రమ పద్ధతిలో పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. లక్షల రూపాయలతో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే చేశామని, ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలందరూ కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలన్నారు.

పంట రుణమాఫీ ఎప్పుడని ఎమ్మెల్యేను ప్రశ్నించిన మహిళ రైతులు

మండలంలోని దుబ్బాక, మునిపంపుల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి బుధవారం వచ్చి



మాట్లాడుతున్న సందర్భంలో మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన కొందరు మహిళా రైతులు అన్ని బాగానే ఉన్నాయి. కానీ లక్ష రూపాయల రైతుల పంట రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. ఆ ప్రశ్న తోనే ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రైతుబంధు, రైతు భీమా ఇలా అనేక రకాల కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని, పది ఎకరాలు ఉన్న రైతుకు సంవత్సరానికి లక్ష రూపాయలు రైతుబంధు పేరుతో రైతుల ఖాతాలో జమవుతున్నాయని ఆయన తెలిపారు. పంట రుణమాఫీ కోసం చూస్తున్నామని మరోమారు అనగానే ఇప్పటికే కొంతమందికి పంట రుణమాఫీ జరిగిందని, మరి ఇంకా కొంత మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉందని, కరోనా మహమ్మారి వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, దీంతో రుణమాఫీ ఆలస్యమైందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి రామాలయంలోకి మురికి నీరు వస్తున్నాయని ఎమ్మెల్యే దృష్టికితేగా చుట్టుపక్కల ఉన్న రైతులతో మాట్లాడి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. యాదయ్య అనే వ్యక్తి పలు వీధుల్లోని అభివృద్ధి గురించి మాట్లాడుతుండగానే ఏమయ్యా యాదయ్య ఎప్పుడు తాగొచ్చి నాకే అడ్డుపడతావని, ఎవరు తాపించి పంపుతున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూనే అంతలోనే శాంతించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ గాలయ్య, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షం రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి, కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు నీల జయలక్ష్మి, యాదాసు కవిత, గుత్తా నరసింహారెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, పిట్టె కృష్ణారెడ్డి, చెరుకు సోమయ్య, మెట్టు మహేందర్ రెడ్డి, కోళ్ల స్వామి, బందెల యాదయ్య, ఎంపీటీసీలు గాదె పారిజాత, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గోగు పద్మ, ఏనుగు జయమ్మ, బడుగు రమేష్, గోరిగే నరసింహ, ఎండి అమీర్, నాయకులు బందెల రాములు, అంతటి రమేష్, బద్దుల రమేష్, కూనూరు ముత్తయ్య, బత్తుల శంకరయ్య, మామిండ్ల అశోక్, పున్న వెంకటేశం, పోతరాజు సాయి, జాడ సంతోష్, రామిని రమేష్, ఎండి ఇనాయత్ బెగ్, తదితరులున్నారు.

బస్సును యథావిధిగా కొనసాగించాలి

నవతెలంగాణ- అడ్డగుడూర్

యాదగిరిగుట్ట నుండి అడ్డగూడూరు మండలం జానకీపూరం గ్రామానికి గతంలో కొనసాగించిన బస్సును తిరిగి యథావిధిగా కొనసాగించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆర్టీసీ అధికారులను కోరారు. బుధవారం యాదగిరిగుట్టలో డీఎం కార్యాలయంలో ఆర్టీసీ సీఐ హుస్సేన్‌కి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అనంతుల దేవాంజీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

మునిపంపుల మత్స్య సంఘం అధ్యక్షునిగా రమేష్

నవతెలంగాణ -రామన్నపేట



మండలంలోని మునిపంపుల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా రచ్చ రమేష్ ఎన్నికయ్యారు. మునిపంపుల గ్రామ మత్స్య సహకార సంఘం ఎన్నికలు నిర్వహించినట్టు ఎన్నికల అధికారి క్రాంతి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా కాయ వెంకటేశం, సహాయ కార్యదర్శిగా లెల్లెల లాలుకుమార్, ఉపాధ్యక్షులుగా రచ్చ శంకర్, కోశాధికారిగా జోగుల చంద్రయ్య, డైరెక్టర్లుగా తత్తరి నరహరి, జోగుల శ్రీనివాస్, రచ్చ కుమార్, కాయ గణేష్ ఎన్నికయ్యారు.

'పైళ్ల శేఖర్ రెడ్డి విజయం ఖాయం'

నవతెలంగాణ- భువనగిరిరూరల్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విజయం ఖాయమని గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు , టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ , రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని వడాయిగూడెం గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2014 తర్వాత రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మంత్రి పదవిని చేపట్టే దిశగా నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ నీల పోశెట్టి వార్డు సభ్యులు బబ్బురి సాగర్ , పబ్బాల మాధవి , చుక్కల కమలమ్మ , పబ్బాల రమేష్ , శెట్టి సంతోష , కోట పోచయ్య. కోఆప్షన్ సభ్యులు ఎశబోయిన లక్ష్మి , కోట స్వామి దాసు , గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య , నాయకులు బబ్బురి పోశెట్టి గౌడ్ , చుక్కల శంకర్ , చుక్కల దుర్గయ్య , గుండు రవి గౌడ్ , నోముల నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

వెంకటయ్యకు నివాళులు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలం లోని తుర్కపల్లి రేషన్ డీలర్ మేడి శెట్టి వెంకటయ్య మృతిచెందాడు. బుధవారం జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎలగల రాజన్నమృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు పాశం స్వామి, కార్యదర్శి జహంగీర్ వివిధ గ్రామాల డీలర్లు కృష్ణారెడ్డి,రఘు, నర్సింహ ,గుండు నర్సింహ,నర్సింహ చారి రత్నాయ్య, అంజయ్య, బొనగిరి నర్సింహ, బాలస్వామి ఉన్నారు.

కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వం

-ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్

నవతెలంగాణ- భువనగిరి

కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను దోచుకుంటోందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ఆరోపించారు. మండలకేంద్రంలో మధ్యాహ్నభోజన కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 3వ రోజుకు చేరుకుంది. కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించి విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచి చెల్లించాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, కార్మికులు జిన్న కృష్ణ, అనసూర్య, సంధ్య, లక్ష్మి, సామల పద్మ, లలిత, నిర్మల, అరుణ, రాజమ్మ, వసంత, యాదమ్మ పర్వీన్, అండాలు, వాణి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


నవతెలంగాణ-మోత్కూరు

ఉచిత విద్యుత్ పై బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పరైపాటి యుగంధర్, కారుపోతుల శ్రీనివాస్, ఎర్రబెల్లి మల్లమ్మయాదయ్య, కారుపోతుల వెంకన్న, మందుల సురేష్, గుండు శ్రీను, రాములు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రం లోని సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలోమండల్ట అధ్యక్షులు మహేందర్ గౌడ్, విట్టల్ నాయక్ ఓ బి సి మండల అధ్యక్షుడు బొంత సుధాకర్, సీనియర్ నాయకులు జూకంటి వీరయ్య, రంగ నరేష్ , రవీంద్రనాథ్ , విజయలక్ష్మి, ఎస్సీ మండల కన్వీనర్ గొల్లూరు శ్రీకాంత్, రాంగళ్ళ అమరేందర్, కాసుల భాను, పెంట గోపాల్ , బీరప్ప, పారుపల్లి రాంరెడ్డి ,జాల స్వరణ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీల దొంగలు అరెస్టు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్



సెల్‌ఫోన్ టవర్లలో బ్యాటరీలను దొంగలిస్తున్న వారిని అరెస్టు చేసినట్టు సీఐ రమేశ్ తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. భువనగిరి చెందిన మదాస్ వినోద్, మాదాసు భాను ప్రసాద్, పరమేష్ సెల్‌ఫోన్ టవర్లలో బ్యాటరీలను చోరీ చేసి అమ్ముకుంటున్నారు.వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా మోటకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 24 బ్యాటరీలు, రాజపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సింగారంలో 17 బ్యాటరీలు, బేగంపేటలో 16 బ్యాటరీలు యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేటలో 16 బ్యాటరీలు అబ్దుల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 16 బ్యాటరీలు మొత్తం 89 బ్యాటరీలు చోరీ చేసి అమ్ముకున్నట్టు తెలిపారు.ఇద్దరికి రూ.50వేల నగదు దొరికింది. పరమేష్ పరారీలో ఉన్నాడు. ఇద్దర్ని కోర్టులో రిమాండ్‌చేయనున్నట్లు తెలిపారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం


చింతపల్లి

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి నాంపల్లి బస్టాండు వద్ద ధర్నా నిర్వహించి అక్కడనుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోగుల వెంకట్‌రెడ్డి, ఇట్టం వెంకటరెడ్డి, కోరె యాదయ్య, రామాంజనేయులు, నడింపల్లి యాదయ్య, కడారి శ్రీశైలం, సర్దార్‌నాయక్, ఎండి.సలీం, బొట్టు జగన్, ఎదుళ్ళ రాములు, గాదెపాక రమేష్, బెల్లి సత్తయ్య, అందుగుల యాదయ్య, సంఘం గణేష్, గుండెబోయిన రాజమల్లు, ఎదుళ్ళ సుందర్, జల్లల్ల సైదులు, పల్ల పర్వతరెడ్డి, పూల చక్రధర్, గౌర్ కిరణ్, గంజి సంజీవ, నాంపల్లి బిక్షం, ఎదుల్ల యాదగిరి, సర్పంచ్ లు, యంపీటీసీలు, మార్కెట్, పిఏసిఎస్ డైరెక్టర్లు, మండల, గ్రామ రైతుబందు సమితి అద్యక్షులు, మండల పార్టీ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం అడవిదేవులపల్లి బస్టాండ్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కూరాకుల చినరామయ్య, జెడ్పీటీసీ సేవా నాయక్, సర్పంచులు కుర్ర పకీర, రామారావు, మండల కార్యదర్శి కుర్ర శీను, రైతు సమితి అధ్యక్షులు సూర్యనాయక్, వెంకటేశ్వర్లు, సీతారామయ్య, చిట్టిపల్లి చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులపై రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు..ఈ సందర్భంగా బీఆర్ఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యసాగర్‌రావు, చింతపల్లి మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు, నెల్వలపల్లి గ్రామ సర్పంచ్ గుర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, మండల ఉపాధ్యక్షులు ఉజ్జయిని రఘురాం, ఎల్లంకి అశోక్, రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు తదితరులు పాల్గొన్నారు.


నాంపల్లి

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్ జి, ఈర్ల రామకృష్ణ, మంగతానాయక్, బిఆర్ఎస్ నాయకులు రమావత్ మోహన్ నాయక్, ఆదాస్ విక్రమ్, కట్టెబోయిన చంద్రయ్య,చాంద్ పాషా,శేఖర చారి,నకరికంటి సైదులు,మన్సూర్,అరుణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు మీద రైతుల మీద వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మండల రైతులు, జిల్లా నాయకులు, గ్రామస్థాయి నాయకులు, సర్పంచులు ,ఎంపీటీసీలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


డిండి

డిండి : టిపిసిసి అధ్యక్షులు ఎంపీ రేవంత్‌రెడ్డి పిలుపు దేవరకొండ మాజీ శాసనసభ్యులు, పిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్, ప్రతాప్ నగర్ సర్పంచ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతినాయక్ సమక్షంలో బుధవారం డిండి మండలములోని కామేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్, డిండి సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి, కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ అధ్యక్షులు లక్ష్మయ్య, మైనార్టీ అధ్యక్షులు పీర్ మొహమ్మద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జంగ గిరీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోల వెంకటేష్, పొలం లక్ష్మణ్, మూడవత్ సతీష్ నాయక్, బల్మూరి సాయిబాబు, హరిచంద్, కాశన్న, కృష్ణయ్య, రాములు, జగన్, శివ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : దేశానికి అన్నంపెట్టే రైతును, వ్యవసాయాన్ని తక్కువ చేసి మాట్లాడితే మెడలువంచి రేవంత్ రెడ్డి ముక్కును రైతులే నేలకు రాస్తారని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ వడ్త్య దేవేందర్ నాయక్ మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదని చేసిన అనాలోచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై కాంగ్రెస్ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, జడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృషయ్య, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్న వేంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు టి. వి.యస్ రెడ్డి, కౌన్సిలర్లు రయిస్, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : ఘట్టుప్పల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చండూర్ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, గ్రామ సర్పంచ్ ఇడం రోజా, ఎంపీటీసీ గోరిగే సత్తయ్య, మాజీ జడ్పీటీసీ నామని గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ అవ్వరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీషేలం, డైరెక్టర్ ఆంజనేయులు, రైతు బంధు అధ్యక్షుడు మధగని సత్తయ్య, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇడం గణేష్, పోరెడ్డి ముత్తరెడ్డి,పెధగని శ్రీనివాస్, బిమగని యదయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాతో..అన్నదాతలకు ధీమా...

- భూమి ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి
- ఎడవల్లిగిరి ప్రసాద్ మండల వ్యవసాయాధికారి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుబీమా పథకం రైతన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ అన్నదాతల ధీమా పెంచుతుంది. వ్యవసాయ భూ పట్టాలు పొంది ఉండి.. ఏ ఇతర కారణంతోనైనా మరణిస్తే రూ.5 లక్షలు అందించి వారికి ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. 2018 నుంచి ఆమలు చేస్తున్న ఈ పథకానికి అవసరమైన ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తోంది. రైతు మృతి చెందినట్లు వ్యవసాయ అధికారులకు సమాచారం అందిస్తే క్షేత్రస్థాయిలో విచారించి పరిహారం అందిస్తారు.

రైతుబీమాతో..అన్నదాతలకు ధీమా...

రైతు బీమా పథకం అన్నదాతలకు ధీమా కలిగిస్తుంది. వ్యవసాయ పనుల్లో ప్రమాదకరంగా మృతి చెందిన, సహజంగా మరణం పొందిన ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుంది. ప్రతి ఏటా భూములు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్న క్రమంలో ప్రతి భూమి ఉన్న ప్రతి ఒక్కరికి రైతు బీమాతో ధీమా కలిగించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చి ప్రతిసారి నమోదు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తుంది. నూతనంగా పట్టాలు పొందినవారితో పాటు ప్రస్తుత లబ్దిదారుల వివరాల్లో మార్పు చేసుకునేందుకు అవకాశం లభించింది. అర్హులైన రైతులు ఆగస్టు 5 లోగా స్థానిక మండల వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది. భూమి ఎన్నిచోట్ల ఉన్న ఒక ఒక్కచోటనే బీమాకు అర్హులు. సంబంధిత రైతులు వారే స్వయంగా కార్యాలయానికి వెళ్లి అధికారి సమక్షంలో దరఖాస్తు అందజేయాలి. పట్టా పాసుపుస్తకం, ఆధార్‌కార్డులు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లను ఆగస్టు 5 లోగా అందజేయాలి.

అర్హతలు..

పట్టా పాసుపుస్తకం కలిగి ఉండాలి. ఆధార్ కార్డులో వయసు 18 నుంచి 60 ఏండ్ల మధ్య ఉండాలి.

ఈ ఏడాది జూన్ 19 వరకు పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు మాత్రమే అర్హులు.

ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి..

ఎడవల్లి గిరి ప్రసాద్ (మండల వ్యవసాయాధికారి)



నూతనంగా పట్టా పాసుపుస్తకం పొందిన రైతులు రైతుబీమా కోసం ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలి. పట్టా పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలతో పాటు, నామినీ వివరాలతో స్థానిక వ్యసాయ విస్తరణాధికారికి దరఖాస్తులు అందజేయాలి.

బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బైకాని రాములు దశదిన కర్మలో బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మెన్, సింగిల్ విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, కర్దురి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోనిచిన్న నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ మాజీ వార్డు సభ్యులు ఊదర లింగయ్య యాదవ్, ఊదరి సతీష్ యాదవ్ బుధవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్, చెరువుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి, కోపరేటివ్ డైరెక్టర్ ఊదర అంజయ్య యాదవ్, ఉప సర్పంచ్ అనిత మల్లికార్జున్ యాదవ్, వార్డు మెంబర్ బొబ్బిలి వెంకట్ యాదవ్, టిఆర్ఎస్ యూత్ లీడర్ కుందూరు ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎడమ కాల్వకు నీటి విడుదల

నవతెలంగాణ-నాగార్జునసాగర్

త్రాగునీటి అవసరాల మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు ఎన్ఎస్పీ అధికారులు బుధవారం 4000 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న పాలేరు రిజర్వాయర్ కు విడుదల విడుదల చేయడం జరిగింది. పాలేరు రిజర్వాయర్ కు 4,000 క్యూసెక్కుల తాగునీటిని అవసరాల నిమిత్తం దిగువగు విడుదల చేస్తున్నామని డి. ఈ. పరమేష్ తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంపాల లక్ష్మమ్మ అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల శంకర్, పోలగోని రవి, వాకిటి నరసింహ, అబ్బనగోని కృష్ణయ్య, వాకిటి పాండు, ఈరటి సత్తయ్య పాల్గొన్నారు.

రూ.5వేల విరాళం

రామన్నపేట : మండలంలోని ఎన్నారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం లాగ్గాల స్వామి, కలమ్మ దంపతులు తమ కూతురు లగ్గాల పద్మావతి పుట్టిన రోజు సందర్భంగా మౌలిక వసతుల కల్పనకు రూ.5వేల విరాళం ప్రధానోపాధ్యాయులు బి.రాజగోపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ- తిరుమలగిరిసాగర్

పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆదేశానుసారం, కాంగ్రెస్ రాష్ట్ర యువనాయకులు కుందూరు జయవీర్ రెడ్డి నాయకత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ ఉచిత విద్యుత్ పేరుతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థను 60 వేల కోట్ల అప్పుల పాలు చేసి అందులో విపరీతమైన అవినీతి చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి మెయిన్ సెంటర్‌లో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సంధర్బంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనీయర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి, సర్పంచ్ పెంపీసు పాపిరెడ్డి, హచ్చు నాయక్, పాండు నాయక్, బద్దెల వెంకన్న, హరినాయక్, బొమ్ము సాయి, అంగోత్ శ్రీను నాయక్, సర్దార్ నాయక్, తారాసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్

దేవరకొండ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ యూనిస్, పిల్లి వెంకటయ్య, వెంకటయ్య, ఎరుకల అశోక్ గౌడ్, నాయక్ కుర్ర, ఎర్ర నాగేష్, సర్పంచులు నేనావత్ శివయ్య, నాగరాజునాయక్, నరియానాయక్, జగన్‌నాయక్, చింతపల్లి సతీష్ గౌడ్, లక్ష్మణ్‌నాయక్, చరణ్, ఉమెన్, ముక్కురోజ రాజు, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థను 60 వేల కోట్ల అప్పులు చేసిందని నిరసిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి గిరిబాబు, పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్, కల్లేట్ల మరయ్య, రఫీ, సాదక్, రహీం బాబా, పంగా రామకృష్ణ, మాస కృష్ణ, బెల్లంకొండ శేఖర్, జావిద్, కలిమికొండ మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, జన్నా, మనోహర్, అశోక్, పాండు,లౌతి, షరీఫ్, కర్నాటి శ్రీను, శేఖర్, దేవ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణలో రైతులను తప్పుదోవ పట్టించి మోసం చేసేందకు కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఫైర్ అయ్యారు. ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రైతులకు 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ ప్రధాన చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ చౌరస్తా వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వెంకటనర్సయ్యయాదవ్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కర్ణాకర్‌రెడ్డి, బొప్పని యాదగిరి, పల్‌రెడ్డి ఉపేందర్‌రెడ్డి, నోముల నీటి సంఘం మాజీ చైర్మెన్ యానాల చంద్రారెడ్డి, సామ రవిందర్‌రెడ్డి, యానాల శ్రీనివాస్‌రెడ్డి, ఎలిజాల నాగరాజు, మామిడికాయల నాగయ్య, డాక్టర్ రామగిరి వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు సిరిగి జ్యోతి పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-మిర్యాలగూడ


మిర్యాలగూడ

రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ మిర్యాలగూడ నియోజకవర్గంలో విజయవంతమైంది. పలు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా మూసేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కొర్ర సైదా నాయక్, పరంగి రాము, పోతుగంటి కాశి, లింగానాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీ టూ పీజీ ఉచిత విద్య అందించాలని, పెండింగ్‌లో ఉన్న 5,100 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలన్నారు. అంతేకాక సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు మేస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులు దోపిడిని అరికట్టాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దుకై తీర్మానం, తదితర విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు జగన్, నుమాన్, ఆకాష్, తరుణ్, అఖిల్, శ్రీకాంత్, చంటి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా బుధవారం దేవరకొండ నియోజకవర్గంలో పాఠశాలల, కళాశాలల బంధు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నూనె సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగా వెంకటేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎనిమాల సాయి, నల్లగాసు సైదులుయాదవ్, సిద్దార్థ, నూనె చింటూ, శ్రీకాంత్, చక్కని అరవింద్, కుర్ర రాహుల్, ఉప్పునూతల ఆంజనేయులు, ఏటేల్లి గౌతమ్, గంధం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్, ఏఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ శోభన్, డివిజన్ అధ్యక్షులు జగదీష్ పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆలేటు చందు, ఖమ్మంపాటి సాయి, అనిల్ రమేష్, యోగి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపు మేరకు బుధవారం చండూరు మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పరమేష్ మండల సహాయ కార్యదర్శి హరికృష్ణ మండల ఉపాధ్యక్షులు పల్లె రాజు, పల్లె చరణ్, మండల నాయకులు గడ్డం నవీన్, కొండ్రెడ్డి సాయి, శివ, సునీల్ ,చింటూ, హరీష్, సాయి, రోహిత్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

డిండి : ఎఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా డిండి మండల వ్యాప్తంగా ప్రైవేటు, ప్రభుత్వ,పాఠశాలల, కళాశాలల విద్యా సంస్థల బంధు బుధవారం విజయవంతమయింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాహుల్, సాయికిరణ్, జయంత్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం విజయవంతంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, అజయ్, శివమణి, అంజి, సంతోష్, నవీన్, కుమార్, చంటి, అంజి, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

చండూర్ : జూన్ 18 నాటికి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పొంది ,59 సంవత్సరాల లోపు ఉన్నటువంటి రైతులందరూ రైతు బీమాకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్ రైతులను కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో రైతు బీమా చేసుకొని నామిని ఏదేని కారణాల చేత చనిపోయినట్లయితే అటువంటి రైతులు వెంటనే నామిని మార్పు చేసుకోవాలన్నారు. రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి తప్పనిసరిగా రైతు మాత్రమే ఏ ఈ ఓ ల వద్ద దరఖాస్తు తీసుకోవాలన్నారు. రైతు బీమా కోసం దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు పట్టాదారుది, నామినిధి జిరాక్స్ కాపీలు జతపరిచి సంబంధం విస్తరణాధికారికి ఇవ్వాలన్నారు.

రేవంత్‌రెడ్డిని విమర్శించడం సరికాదు

చింతపల్లి: రైతుల సంక్షేమ గురించి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిని విమర్శించడం సరికాదని బుర్రి కృష్ణగౌడ్ అన్నారు. చింతపల్లి మండలంలోని కుర్మేడు గేటు మీద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని విమర్శించడం సరికాదని వారన్నారు రైతులకు 8 గంటల కరెంటు ఉద్దేశించి కాదని వారు అన్నారు అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి రాక్షసి పరిపాలన సరికాదని వారన్నారు. కాంగ్రెస్ పరిపాలనలో ఇందిరమ్మ ఇల్లు లేని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, సింగిల్ ఉండు వైస్ చైర్మన్ ఉప్పు శేఖర్, కురుమేటి మాజీ సర్పంచ్ బజారు, మాజీ సర్పంచ్ గౌడ్ జంగయ్య గౌడ్, సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

టోకెన్ సమ్మెకు బీఎస్పీ మద్దతు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన పథకం కార్మికులు కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేస్తున్న టోకెన్ సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా మైనారిటీ సెల్, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఆధ్వర్యంలో పూర్తిస్థాయి మద్దతునిచ్చి, సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు దున్న లింగస్వామి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస గౌరవ వేతనం 26 వేలకు పెంచాలని, కొత్తగా ప్రభుత్వం సూచించిన ఆహార మెనూ ప్రకారం వంట సామాగ్రికి, ఇతర ఆహార పదార్థాలకు ఇచ్చే బిల్లును పెంచాలని, పెండింగ్లో ఉన్న బకాయిలను త్వరలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా మైనారిటీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పాషా, కో కన్వీనర్ షేక్ సద్దాం, అసెంబ్లీ కన్వీనర్ రషీద్, మున్సిపాలిటీ 28 వార్డ్ ఇంచార్జ్ మహమ్మద్ రహీం, కరామత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన 2020 - 21, 2021 - 22. నీలి విప్లవం 2018 - 19 పథకం కింద చేపల సంచార వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, ఐసు బాక్సులు సబ్సిడీపై మంజూరు చేసేందుకు అర్హత గల వారి నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. వెంకయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు పత్రం, వాహనాల మోడల్, దరఖాస్తుదారుని అనుమతి పత్రం, ఆధార కార్డ్, బ్యాంకు ఖాతా వివరాలు, డ్రైవింగ్ లైసెన్స్ తో జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి గడువును విధించలేదని, మొదట దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు మొదటగా ప్రార్ధన ఇవ్వనున్నట్లు మత్స్యశాఖ అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

మోకాళ్లపైన అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-చండూరు

గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలని చండూరు చౌరస్తాలో మోకాళ్ల పైన అర్ధనగ్న, నిరసన, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. చండూరు, గట్టుప్పల మండలాల నిరువధిక సమ్మె చండూరు మండల కేంద్రంలో బుధవారం ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం, తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, బరిగేల దాసు, బొమ్మర బోయిన పుష్పలత, దోటి సునీత, కానుగుల కళమ్మ, కుర్తాల లింగమ్మ, ఇరిగి పుష్పమ్మ, తిప్పర్తి అండాలు, బుషిపాక రాములు, కిన్నెర అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం దేవరకొండ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో నిరసన చేపట్టారు. వివిధ కులాలకు , బంధువుల పేరిట వేలకోట్లు కేటాయిస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తూ నిర్వీర్యం చేసే విధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ ను విడుదల చేయట్లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు- మనబడి, పథకం ద్వారా వివిధ పాఠశాలలకు లక్షల రూపాయలు కేటాయించిందన్నారు. ఆ పనులపై నిర్లక్ష్యం వీడి సమీక్ష నిర్వహించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేజాల పాండు, రామావత్ జగన్ నాయక్, మొహమ్మద్ మైమోధ్, ఆడేపు వీరేందర్, శ్రీకాంత్, నవీన్, రామావత్ అజయ్, జటావత్ నాగేష్, ఎన్.చంటి, శ్రీకాంత్, తౌసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వరంలో జీపీ కార్మికుల కుసఘీబావం

నవతెలంగాణ-దేవరకొండ

ప్రజా సంఘాలఆధ్వరంలో గ్రామ పంచాయతీ కార్మికులు 7వ రోజు బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు, మధ్నాహ్నం భోజన కార్మికుల రీలె దీక్ష మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రజా సంఘాల జేఏసీ ఉఫ్యదక్షులు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కోరారు .చోల్లేటి భాస్కరాచారి , మెరుగు పెద్దయ్య., స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమ చారి,డివిజన్ మాల మహానాడు ప్రధాన కారదర్శి మేడ సైదులు, ఏ ఐ టి యు సి డివిజన్ జనరల్ సెక్రటరీ జూలూరు వెంకట రాములు, మల్లయ్య, గ్రామ పంచాయతి కార్మికులు, తదితరులు పాల్గోన్నారు.

కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కమిటీలు

నవతెలంగాణ-డిండి

కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి జులై 21నుండి ఆగస్టు 6 వరకు మండలంలోని అన్ని గ్రామ శాఖల సమావేశాలు నిర్వహించి బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలనీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం డిండి మండల సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.... పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి నిరుద్యోగం పెంచి పోషిస్తుందన్నారు. కార్మిక రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించిన మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. రాబోవు ఎన్నికలకు పార్టీని సమయాత్తం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి, బోల్లే శైలేష్, కార్యవర్గ సభ్యులు గోరటి వెంకటయ్య, హనుమాండ్ల కేశవులు, సోమిడి శ్రీనయ్య, నూనె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల ప్రవేశం కోసం ఎంపిక

నవతెలంగాణ -భువనగిరి

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలు హకీంపేట్, అదిలాబాద్, కరీంనగర్‌లో 4, 5వ తరగతిలో ప్రవేశం కోసం జిల్లాస్థాయి ఎంపికలు బుధవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఎత్తు, బరువు, ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, షటిల్ పరుగు, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 800 పరుగు ల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయిలో ఈనెల 27 , 28 తేదీల్లో నిర్వహించే పోటీలకు పంపనున్నట్టు జిల్లా యువజన క్రీడల అధికారి కే. ధనుంజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రెటరీ స్టాలిన్ బాబు, మెడికల్ ఆఫీసర్ సాయి చందు, వ్యాయామ ఉపాధ్యాయులు బాలకృష్ణ, వెంకటరమణ, కృష్ణమూర్తి, కే గోపాల్, చండీదాస్, దశరథ్ రెడ్డి ,శేఖర్, నాగరాజు, నరసింహ, మంజుల, సంగీత, సుజాత, చంద్రమౌళి, మధుసూదన్, మల్లేశం పాల్గొన్నారు.

బీసీ రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలి

మోత్కూరు : హైదరాబాద్ ఎల్ బీ.నగర్ లో ఈనెల 15న నిర్వహించనున్న బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గనగాని నాగరాజు కోరారు. మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎల్ బీనగర్ లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో నిర్వహించే ప్లీనరీలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పరికుప్పల మధు, నాయకులు గుండు శ్రీను, దీటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

16 నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శివందాసు రామదాసు అన్నారు. బుధవారం పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర గోడపత్రికలను మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు, దేవరకొండ, కొండ మల్లేపల్లి ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులు అందరికి సిపిఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ జులై 16 నుండి జులై 31 వరకు జరిగే పాతపెన్షన్ సాధన రథయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. 17 తేది న సాయంత్రం దేవరకొండ నుండి నల్లగొండ వరకు అనంతరం ఎన్ జి కాలేజీ నుండి బస్టాండ్ , క్లాక్ టవర్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. 18 తేది న ఉదయం నల్లగొండ నుండి మిర్యాలగూడ కు పెన్షన్ సంకల్ప రథయాత్ర బయలుదేరుతుందన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సతీష్, చంద్రశేఖర్, గోవర్ధన్, శ్రీకాంత్, సుష్మా, ఫరీద్, అంజయ్య, కిరణ్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షునిగా జగదీష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షునిగా మిర్యాలగూడ పట్టణం ఏడవ వార్డు బాపూజీ నగర్‌కు చెందిన మీసాల జగదీష్‌ను ఎంపిక చేశారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రవి మాట్లాడారు. నూతనంగా ఎన్నికైనటువంటి మీసాల జగదీష్‌ను అభినందిస్తూ రాబోయే రోజులలో మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న మాలలందర్నీ ఐకమత్యం చేసి మాలల ఎదుగుదలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గండమల్ల జానయ్య, నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూతం అర్జున్, జిల్లా ఉపాధ్యక్షులు నాగటి జోసెఫ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, మీసాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎంపీ వెంకటరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-కేతెపల్లి

కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బచ్చలకూరి కిషోర్ (29) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం కిషోర్ మృతదేహంపై భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి లక్షా పదివేల రూపాయలు ఆర్ధిక సాయంయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పల్స సైదులు పాల్గొన్నారు.



ఊరు శుభ్రత కోసం..

సర్పంచ్, ఉప సర్పంచ్ చెత్త సేకరణ..

- ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డ్‌కు తరలింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అసలే వర్షాకాలం.. ఆపై గ్రామపంచాయతీ కార్మికులు నివేదిక సమ్మెలో ఉండడంతో గత ఏడు రోజులుగా చెత్తాచెదారం గ్రామంలో పేరుకుపోయి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండడంతో స్వయంగా ఆ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించుకుని ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డ్‌కు తరలించిన సంఘటన మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. చౌడంపల్లి గ్రామ సర్పంచ్ దుబ్బ మధు, ఉపసర్పంచ్ దామర ఉదయ్ స్వయంగా వీధుల్లో ఉన్న చెత్తను ఎత్తుకొని ట్రాక్టర్‌లో వేసుకుంటూ..సర్పంచ్ దుబ్బ మధు ట్రాక్టర్ డ్రైవింగ్ చేయడం గ్రామస్తులను ఆకట్టుకుంది. ప్రజా ప్రతినిదులుగా ఉంటూ స్వయంగా శుభ్రతకు నాంది పలకడం హర్షణీయమని ప్రజలు అభినందిస్తున్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-నకిరేకల్

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు అంబటి చిరంజీవి జిల్లా నాయకులు దేవరకొండ జగ్జీవన్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవీందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు దేవరకొండ జగ్జీవన్, ఉపేందర్, అంబటి శ్రీనాద్, గోపిచంద్, రిక్కి, రాహుల్, జీవన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు, రాకేష్, రాజు, సుధాకర్, వెంకట్ పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ ఆదర్శం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



భారతదేశం లోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌నాయక్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోల్మంతలపాడు, రాముని గుండ్ల తండా గ్రామాలలో, మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు అనే కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి అభివృద్ధి పనులు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం బడుగు బడవాలా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ భగీరథ ,మిషన్ కాకతీయ ,దళిత బంధు, వితంతువులకు వికలాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, ప్రాజెక్టుల నిర్మాణము వంటివి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు. దేశ ప్రజలంతా తెలంగాణ రాష్ట్రం వైపే చూస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు కేసానీ లింగారెడ్డి, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్ ,జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, సర్పంచులు రవి నాయక్, ఆర్ అరుణ సక్రు నాయక్, ఎంపిటిసి రాణి రాజు నాయక్, ఆర్ తులసీరామ్, ఆర్ లాలునాయక్, బొడ్డుపల్లి కృష్ణ ,ధనమ్మ, రాంబాబు ,దామోదర్, ఎల్లయ్య తదితర బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం రాజకీయ కుట్ర

నవతెలంగాణ -చండూరు

చండూరు మండలం ఎంపీపీ పల్లె కళ్యాణి రవి పై మండలంలోని ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూతరాజు వెంకటేశం కోరారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బీసీ బిడ్డలు పల్లె రవి, పల్లె కళ్యాణి రాజకీయంగా మునుగోడు నియోజకవర్గంలో ఎదుగుతున్నారని, రాజకీయంగా దెబ్బతీయడానికి ఎంపీపీ పల్లె కళ్యాణి పై అవిశ్వాస తీర్మానం తెర మీదికి తీసుకువచ్చారని తన అభిప్రాయాన్ని తెలియజేశారు,

ఓటమి భయంతోనే ఆరోపణలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ పైన రేవంత్ రెడ్డి పైన నిందలు వేస్తుందని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, ఆయా గ్రామాల సర్పంచ్లు గడ్డం శ్రీరాములు, ఇస్లావత్ రాకేష్ నాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ర ఆర్ జగన్ ,ఆర్ రాణి రాజు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - నిడమనూరు

విద్యారంగ సమస్యల సాధనకై వామపక్ష విద్యార్థి సంఘాలు యువజన సంఘాల పిలుపుమేరకు ముకుందాపురం తోపాటు మండల కేంద్రం లో ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో స్కూళ్లు కళాశాలలు బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఐ డివిజన్ అధ్యక్షడు రమేష్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మలికంటి చంద్రశేఖర్ బొడ్డుపల్లి దామోదర్ గోలి మధు సలి కంటి నరేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు వంగాల ధనుష్ రామ లింగం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు అందించడం లేదంటూ,నిరసిస్తూ బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ,మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, మాధవన్, కృష్ణయ్య, కోశాధికారి కొట్టం శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు అనిత, పగిళ్ల యాదయ్య,నాయకులు కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

కృష్ణా నదిలో చెత్త తొలగింపు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ లోని కృష్ణానదిలో బుధవారం ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 100 మంది ఎన్ సి సి క్యాడేట్లకు ఎన్ సి సి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో 10 రోజులపాటు నిర్వహిస్తున్న నేవీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం కృష్ణా నదిలో పేరుకుపోయిన చెత్త చెదారం ,కవర్లు మరియు తాగి పడేసిన మంచినీళ్ల బాటిల్ ను తీసేసి క్లీన్ చేయడం జరిగింది. అనంతరం ఎన్ సి సి డైరెక్టరేట్ ప్రోగ్రాం ఇన్చార్జ్ కమాండెడ్ కన్నల్ ఏ జోషి మాట్లాడుతూ... ఎన్సిసి విద్యార్థులకు నేవీ శిక్షణతో పాటు సమాజంలో గ్లోబల్ వామింగ్ పట్టా సమాజానికి అవగాహన కల్పించడం కొర కై కృష్ణా నదిలో పడేసిన వ్యర్థాలను వెలికి తీయడం వలన నదిలో నీరు స్వచ్చంగా ఉంటాయని దాని ద్వారా నీటిలోనే జీవరాసులు ఎలాంటి ఆటకం కలవకుండా రోగాల బారిన పడకుండా తెలిపారు. అదేవిధంగా మానవాళికి కూడా స్వచ్ఛమైన నీటిని అందించిన వారమవుతామని అన్నారు.

మహిళా సదస్సును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఈనెల 30వ తేదీన జరిగే మహిళా సదస్సును విజయవంతం చేయాలని బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండలోని అంబేద్కర్ గ్రంథాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్, జిల్లా మహిళా కన్వీనర్ పోకల ఎలిజిబెత్ రాణి, నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్ర కృష్ణ జాంబవ్, నియోజకవర్గ మహిళా కన్వీనర్లు కొండ లలిత, బర్రె సహాని , గాలి ప్రకాష్, బాలునాయాక్, ఎర్ర యాదయ్య , వెంకట్ ,ద్రావిడ్, గ్యార యాదగిరి, సామేల్, హరి, మురళి, చంటి ,భారత్, వేంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-కట్టంగూర్

సమస్యల పరిష్కారం కొరకు గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యోగులు చేస్తున్న సమ్మె కొనసాగుతుంది. సమ్మెకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దైద రవీందర్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ద చుక్కయ్య రెడ్డిపల్లి సాగర్ లతో పాటు కట్టంగూర్ సర్పంచ్ చెనగోని సతీష్ లు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు పోన్న అంజయ్య, కాపుగంటి శీను, నర్సింగ్ శ్రీను, వెంకన్న, కొండయ్య తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్‌కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట ప్రెస్ క్లబ్ ఆఫ్ రామన్నపేట అధ్యక్షులు, సూర్య ప్రభంజనం పత్రిక జర్నలిస్టు ఎటెల్లి శ్రీనివాస్ కు హైదరాబాదులోని ఆదర్శ కళానిలయం ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందజేయడం అభినందనీయమని నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎండి రహన్, సాల్వేరు లింగం అన్నారు. 15 సంవత్సరాలుగా ఆయన పత్రిక రంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా అవార్డు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన శాలువతో సత్కరించారు.

రైల్వే స్టేషన్ వరకు సీసీ రోడ్డు వేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మిర్యాలగూడ పట్టణం నుండీ రైల్వే స్టేషన్ కు వెళ్లేందుకు వేసిన సీసీ రోడ్డును స్టేషన్ వరకు పొడిగించాలని జిల్లా సాధన సమితి నాయకులు చేగొండి మురళీయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం రైల్వే స్టేషన్ రోడ్డుపై నిరసన తెలిపి మాట్లాడుతూ సీసీ స్టేషన్ వరకు వేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ కు కొద్దిదూరం వరకు సీసీ రోడ్డు వేసి వదిలివేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రతిరోజు రోడ్డుపై వేలాది మంది ప్రయాణిస్తున్న పూర్తి స్థాయిలో రోడ్డు లేకపోవడంతో ధ్వంసమైన రోడ్డు గుండా ప్రయాణించాల్సివుందన్నరు. భవిష్యత్ లో ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అసంపూర్తిగా ఉన్న రోడ్డున స్టేషన్ వరకు వేయాలని కోరారు. రవీంద్రనగర్ కాలనీ నుండి వచ్చే రహదారి వెంట వీది దీపాలు వేయించాలని అన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు కొండల్ గౌడ్, జహంగీర్, వెంకటయ్య, బుచ్చయ్య, రామకృష్ణ,లక్ష్మి నారాయణ, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.